www.epaper.asthramdaily.com

RNI : TGTEL/25/A1872

సామాన్యుడి అస్త్రం

తెలుగు దిన పత్రిక

సంగారెడ్డి- హైదరాబాద్ | ఆదివారం, అక్టోబర్11,2026 | ఎడిటర్: పి. జయరాం | సంపుటి: 1 | సంచిక:217 | పేజీలు: 8 | వెల: రూ.5/-

రిగ్గింగ్ ఆధారాలుంటే చూపండి

భారత ఎన్నికల సంఘం (ఈసీఐ), ఎన్నికల ప్రక్రియలపై ప్రతిపక్షాలు చేస్తున్న 'రిగ్గింగ్' ఆరోపణలపై 124 మంది విశ్రాంత ఐఏఎస్, ఐఎఫ్ఎస్ అధికారులు తీవ్రంగా స్పందించారు. ఎన్నికల సంఘాన్ని సమర్థిస్తూ, భారత పౌరులను ఉద్దేశించి వారు బహిరంగ లేఖ రాశారు. ఎన్నికల అక్రమాలపై చేసే ఆరోపణలకు కచ్చితమైన ఆధారాలు ఉండాలని, నిరాధార ఆరోపణలతో ప్రజాస్వామ్య సంస్థలపై ప్రజల నమ్మకాన్ని దెబ్బతీయవద్దని హితవు పలికారు.'ఓట్ల చోరీ' జరుగుతోందంటూ ప్రతిపక్షాలు దేశవ్యాప్తంగా నిరసనలు చేపడుతున్న తరుణంలో ఈ లేఖ ప్రాధాన్యం సంతరించుకుంది. చీఫ్ ఎలక్షన్ కమిషనర్ జ్ఞానేష్ కుమార్‌కు వ్యతిరేకంగా ఢిల్లీలో శనివారం జరిగిన ఆందోళనల్లో పాల్గొనేందుకు ప్రయత్నించిన నలుగురు మాజీ ముఖ్యమంత్రులు మమతా బెనర్జీ, అరవింద్ కేజ్రీవాల్, పినరయి విజయన్, మాణిక్ సర్కార్‌లను పోలీసులు అదుపులోకి తీసుకున్న విషయం తెలిసిందే.

ముందస్తు ప్రణాళికలు

తప్పనిసరి

- నీరు, విద్యుత్ సంక్షోభం రాకుండా సమగ్ర కార్యాచరణకు ఆదేశం
- అక్టోబర్ 12న అనధికారిక కేబినెట్ భేటీ ఏర్పాటు
- కరువు ప్యాకేజీ కింద కేంద్రం రూ.20,000 కోట్లు ఇవ్వాలని డిమాండ్

ఎల్‌నినో ఎఫెక్ట్: తెలంగాణ సర్కార్ అప్రమత్తం.. సీఎం రేవంత్ కీలక ఆదేశాలు



హైదరాబాద్,(సామాన్యుడిర అస్త్రం)

ఎల్‌నినో ప్రభావంతో తెలంగాణ తీవ్ర సం క్షోభాన్ని ఎదుర్కొనే ప్రమాదం ఉందని, దీన్ని అధిగమించేందుకు వెంటనే ఒక సమగ్ర కా ర్యాచరణ ప్రణాళికను సిద్ధం చేయాలని ము ఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆ దేశించారు. వచ్చే ఏడాది జూన్ రు తుపవనాలు ప్రవేశించే వరకు సాగు, తా గునీరు, వ్యవసాయం, విద్యుత్ రంగాల్లో ఎదు రయ్యే సవాళ్లను దృష్టిలో ఉంచుకొని ఈ ప్రణా ళిక ఉండాలని స్పష్టం చేశారు. శు క్రవారం ఆయన సీనియర్ అధికారులతో ఎల్‌నినో ప్ర భావంపై ఉన్నతస్థాయి సమీక్ష నిర్వ హించారు.ఈ సందర్భంగా సీఎం మాట్లా డుతూ.. ఎల్‌నినో కారణంగా రాష్ట్రంలో తీవ్ర మైన సంక్షోభం తలెత్తే అవకాశం ఉందని హె చ్చరించారు. నీటిని, విద్యుత్‌ను చాలా పొదు పుగా వాడుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ప్రస్తుతం మార్కెట్లో విద్యుత్ అందుబాటులో లే దని, అందువల్ల విద్యుత్‌పై ఆధారపడిన పను లను తాత్కాలికంగా వాయిదా వేసుకోవడం మంచిదని సూచించారు. నీటి వృథాను అరి కట్టేందుకు కఠిన చర్యలు తీసుకోవాలని, ఒక్క నీటిబొట్టు కూడా వృథా కాకుండా చూడాలని స్పష్టం చేశారు. గ్రామస్థాయి నుంచి రా ష్ట్రస్థాయి వరకు మీడియా, సినిమా, సోషల్ మీ డియా ద్వారా ప్రజల్లో విస్తృత అవగాహన క ల్పించాలని ఆదేశించారు.ఎల్‌నినో ప్రభావం, తీసుకోవాల్సిన చర్యలపై మరింత లోతుగా చర్చించేందుకు అక్టోబర్ 12న అనధికారిక మంత్రివర్గ సమావేశం నిర్వహించాలని నిర్ణ యించారు. దీని తర్వాత రైతులతో కూడా సీఎం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించనున్నా రు. దీర్ఘకాలిక ప్రణాళిక ఖరారు కోసం అఖిల పక్ష సమావేశం ఏర్పాటు చేయాలని కూడా ప్ర భుత్వం యోచిస్తోంది.ఎల్‌నినో కారణంగా రాష్ట్రంలో సా ధారణం కంటే 17 శాతం త క్కువ వర్షపాతం న మోదైందని, దాదాపు 235 మం డలాల్లో కరవు ఛాయలు అలముకున్నా యని అధికారులు నివేదికల్లో పేర్కొన్నారు.

ప్రకృతి సేద్యంలో దేశంలోనే

ఏపీ అగ్రస్థానం

ప్రకృతి సేద్యంలో ఏపీ నంబర్ 1, 25 లక్షల మంది రైతులు లక్ష్యం: సీఎం చంద్రబాబు

రాష్ట్రంలో 25 లక్షల మంది రైతులను భాగస్వాములను చేయడమే లక్ష్యం



- రసాయనాలతో పోలిస్తే ప్రకృతి సాగుతో 47 శాతం పెరిగిన రైతుల ఆదాయం
- రసాయన ఎరువుల వాడకం తగ్గించినందుకు కేంద్రం నుంచి రూ.218 కోట్ల ప్రోత్సాహకాలు
- జీవామృతం తయారీ కోసం రాష్ట్రంలో మరిన్ని గోకులాలు నిర్మిస్తామని వెల్లడి

అమరావతి,(సామాన్యుడిర అస్త్రం)

ప్రకృతి వ్యవసాయాన్ని విస్తృతం చేయడంలో ఆంధ్రప్రదేశ్ దేశంలోనే అగ్రస్థానానికి చేరిందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తెలిపారు. రాష్ట్రంలో 25 లక్షల మంది రైతులను ప్రకృతి సేద్యం వైపు ప్రోత్సహించడమే లక్ష్యమని స్పష్టం చేశారు. ప్రకృతి సేద్యం, ప్రధానమంత్రి కృషి సించాయీ యోజన (పీఎండీఎస్)పై ఆయన శనివారం టెలికాన్ఫరెన్సు నిర్వహించారు. ఈ సమావేశంలో మంత్రి అచ్చెన్నాయుడు, రైతులు, కమ్యూనిటీ రిసోర్స్ పర్సన్లు, వ్యవసాయ శాఖ అధికారులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ.. 2016లో కేవలం 40 వేల మంది రైతులతో ప్రారంభమైన ఈ ప్రస్థానం నేడు 17.73 లక్షల మందికి చేరిందన్నారు.

ప్రపంచ మార్కెట్‌పై తెలంగాణ కన్ను

- తెలంగాణ సన్న బియ్యాన్ని అంతర్జాతీయ మార్కెట్లకు తరలించే ప్రయత్నాలు
- మనీలా సదస్సులో విదేశీ కొనుగోలుదారులకు ప్రభుత్వ ఆహ్వానం



హైదరాబాద్,(సామాన్యుడిర అస్త్రం)

తెలంగాణ ప్రభుత్వం రాష్ట్రంలో పండు తున్న మేలురకం సన్న బియ్యాన్ని అంత ర్జాతీయ మార్కెట్లకు పరిచయం చేసేందు కు ప్రణాళికలు రచిస్తోంది. ఆసియా, ఆ ఫ్రికా, పశ్చిమాసియా దేశాల్లోని కొను గోలుదారులతో దీర్ఘకాలిక సరఫరా ఒప్ప ందాలు కుదుర్చుకోవడంపై దృష్టి సారిం చింది. ఫిలిప్పీన్స్ రాజధాని మనీలాలో జ రిగిన 'అంతర్జాతీయ ప్రపంచ వరి సద స్సు (ఐడబ్ల్యుఆర్‌సీ) 2026'లో ఈ మేర కు రాష్ట్ర ప్రభుత్వం తన లక్ష్యాలను స్పష్ ్టం చేసింది.ఈ సదస్సులో పాల్గొన్న రాష్ట్ర పౌరసరఫరాల శాఖ కమిషనర్ స్టీఫెన్ ంవీంద్ర మాట్లాడుతూ, తెలంగాణ బియ్యా న్ని నేరుగా కొనుగోలు చేసేందుకు ము దుకు రావాలని అంతర్జాతీయ రిటైలర్లు, ఫుడ్ కంపెనీలు, ఎగుమతిదారులను ఆ హ్వానించారు.

తెలంగాణలో ఘనంగా ప్రారంభమైన

బతుకమ్మ సంబరాలు

- తెలంగాణ వ్యాప్తంగా ఘనంగా ప్రారంభమైన బతుకమ్మ వేడుకలు
- ఎంగిలి పూల బతుకమ్మతో మొదలైన తొమ్మిది రోజుల ఉత్సవాలు
- సంప్రదాయ వస్త్రాల్లో మహిళల కోలాటాలు, బతుకమ్మ పాటలు
- రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వం భారీ ఏర్పాట్లు
- హైదరాబాద్ ట్యాంక్ బండ్‌పై సద్దుల బతుకమ్మకు ప్రత్యేక ఏర్పాట్లు



హైదరాబాద్,(సామాన్యుడిర అస్త్రం)

తెలంగాణ రాష్ట్ర పండుగ బతుక మ్మ ఉత్సవాలు శనివారం రాష్ట్ర వ్యాప్తంగా అట్టహాసంగా ప్రారం భమయ్యాయి. తెలంగాణ సాం స్కృతిక అస్థిత్వానికి, ప్రకృతితో ఉన్న అనుబంధానికి ప్రతీకగా నిలిచే ఈ పూల పండుగ తొమి ్మది రోజుల పాటు కొనసాగనుం ది. రాష్ట్రవ్యాప్తంగా మహిళలు, యువతులు ఈ వేడుకల్లో ఉత్సాహంగా పాల్గొంటున్నా రు.సంప్రదాయ వస్త్రాలు ధరిం చిన మహిళలు, తీరొక్క పూలతో అందంగా పేర్చిన బతుకమ్మ లను తీసుకుని ఆలయాలు, సా మూహిక ప్రదేశాలకు తరలివ చ్చారు. గౌరమ్మకు ప్రత్యేక పూజ లు చేసి, బతుకమ్మల చుట్టూ తి రుగుతూ పాటలు పాడుతూ, చ ప్పట్లతో సందడి చేశారు. చారి త్రక హనుమకొండలోని వెయ్యి స్తంభాల గుడిలో వేడుకలు అత్య ంత వైభవంగా జరిగాయి. హైదరాబాద్‌లోని రవీంద్రభ ారతి, శిల్పారామంలోనూ ఉత్స వాలు నిర్వహించారు.నేడు ఎం గిలిపూల బతుకమ్మతో ప్రారంభ మైన ఈ ఉత్సవాలు, అక్టోబర్ 18న జరిగే సద్దుల బతుకమ్మతో ముగుస్తాయి. అక్టోబర్ 20న ం ీసరా పండుగ జరగనుంది. తొ మ్మిది రోజుల పాటు జరిగే ఈ వేడుకల్లో ఒక్కో రోజుకు ఒక్కో ప్రత్యేకత, నైవేద్యం ఉంటుంది.

ప్రతిపక్షాల తీరుపై వెంకయ్యనాయుడు

అసంతృప్తి



- 13 కోట్ల ఓట్ల తొలగింపు ఆరోపణలు అవాస్తవమన్న వెంకయ్యనాయుడు
- ఓడిపోతే ఈవీఎంలను నిందించడం హాస్యాస్పదమని వ్యాఖ్య
- ప్రతిపక్షాలు అతిగా ప్రవర్తిస్తున్నాయని విమర్శ

హైదరాబాద్,(సామాన్యుడిర అస్త్రం)

చీఫ్ ఎలక్షన్ కమిషనర్ (సీఈసీ) రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ ప్రతిపక్షాలు చేస్తున్న ఆందోళనలపై మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు స్పందించారు. విపక్షాలు అతిగా ప్రవర్తిస్తున్నాయని, రాజ్యాంగబద్ధ సంస్థలను రాజకీయ వివాదాల్లోకి లాగడం సరికాదని ఆయన హితవు పలికారు. దేశవ్యాప్తంగా 13 కోట్ల ఓట్లను తొలగించారంటూ వస్తున్న ఆరోపణలు కేవలం అపోహ మాత్రమేనని వెంకయ్యనాయుడు స్పష్టం చేశారు. నిరాధార ఆరోపణలతో సీఈసీ, ప్రధానమంత్రి రాజీనామా చేయాలని డిమాండ్ చేయడం సమంజసం కాదన్నారు. "రాజీనామా కోరడం తప్పు కాదు, కానీ రాజ్యాంగబద్ధమైన పదవుల్లో ఉన్న వారిపై వ్యక్తిగత విమర్శలు చేయడం సరైన పద్ధతి కాదు" అని ఆయన పేర్కొన్నారు.

మహబూబాబాద్ జిల్లాలో తీవ్ర విషాదం

- మహబూబాబాద్ జిల్లాలో విషాద ఘటన
- వ్యవసాయ బావిలో తల్లి, ఇద్దరు పిల్లల మృతదేహాలు లభ్యం
- కురవి మండలంలో శనివారం చోటుచేసుకున్న ఘోరం



హైదరాబాద్,(సామాన్యుడిర అస్త్రం)

మహబూబాబాద్ జిల్లాలో తీవ్ర విషాదక రమైన ఘటన చోటుచేసుకుంది. ఓ తల్లి తన ఇద్దరు చిన్నారులతో సహా వ్యవసా య బావిలో విగతజీవిగా కనిపించడం స్థానికంగా కలకలం రేపింది. ఈ హృద య విదారక సంఘటన శనివారం కురవి మండలంలో వెలుగుచూసిం ది.వివరాల్లోకి వెళితే.. కురవి మండలా నికి చెందిన బానోతు అనూష(26)కు కు మార్తె వర్షిణి (9), కుమారుడు విశాల్ కృ ష్ణ (4) ఉన్నారు. శనివారం సాయంత్రం అయినా అనూష తన పిల్లలతో ఇంటికి తిరిగి రాకపోవడంతో కుటుంబ సభ్యులు ఆందోళనకు గురయ్యారు. చుట్టుపక్క ప్రాంతాల్లో గాలించగా, తండా శి వార్లలోని ఓ వ్యవసాయ బావిలో అనూష, ఆమె ఇద్దరు పిల్లల మృత దేహాలు కనిపించాయి. దీంతో కుటుంబ సభ్యుల రోదనలు మిన్నంటాయి.

తప్పుడు ప్రచారాన్ని ప్రజలు నమ్మలేదు

- గత ఏడాదితో పోలిస్తే రిజిస్ట్రేషన్ల ఆదాయం 21 శాతానికి పైగా పెరిగిందన్న పొంగులేటి
- ఇదే రేవంత్ రెడ్డి సమర్థ పాలనకు నిదర్శనమని వ్యాఖ్య



హైదరాబాద్,(సామాన్యుడిర అస్త్రం)

తెలంగాణలో భూముల విషయంలో బీఆర్ఎస్ చేస్తున్న తప్పుడు ప్ర చారాన్ని ప్రజలు తిరస్కరించారని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమర్థ పాలనపై విశ్వాసం ఉంచారని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొ ంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. రాష్ట్రంలో భూములు, ఆస్తుల రిజి స్ట్రేషన్ల గణనీయంగా పెరగడమే ఇందుకు నిదర్శనమని ఆయన పేర్కొన్నారు.

ఢిల్లీని పాకిస్థాన్‌కు అప్పగించారా?

- ఢిల్లీలో నిర్బంధంపై కేంద్ర ప్రభుత్వంపై సీపీఐ నారాయణ ఫైర్
- తెలంగాణ ఆర్టీసీ ఎన్నికల్లో ఏఐటీయూసీ గెలుపుపై హర్షం



హైదరాబాద్,(సామాన్యుడిర అస్త్రం)

సీపీఐ సీనియర్ నేత నారాయణ కేంద్ర ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. దేశ రా జధాని ఢిల్లీలో పూర్తిస్థాయి లాక్‌డౌన్ విధిం చారని, ఇంతకీ ఢిల్లీని పాకిస్థాన్‌కు ఏమైనా అ ప్పగించారా అని ఆయన ప్రశ్నించారు. ఈ మే రకు ఆయన సోషల్ మీడియాలో ఒక వీడియో వి డుదల చేశారు.

ముందస్తు ప్రణాళికలు తప్పనిసరి



మొదటి పేజి తరువాయి

చుక్క నీరు వృథా కావొద్దు..

భవిష్యత్తులో తాగు, సాగునీటి ఇబ్బందు లు తలెత్తకుండా ఇప్పటి నుంచే అవసరమైన చర్యలు చేపట్టాలని సీఎం రేవంత్ అధికారులకు సూచించారు. నీటి వనరుల వినియో గం, నీటి పొదుపుపై ప్రత్యేక కార్యాచరణ రూ పొందించాలని సూచించారు. చుక్క నీరు కూడా వృథా కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని స్పష్టం చేశారు. ఎల్ నినో, నీటి పొదుపు ఆవశ్యకతపై ప్రజల్లో చైతన్యం తీసుకురావాలని, అవగాహన కల్పించేందుకు సినిమా,మీడియా, కళాజాతలతో పాటు వివిధ ప్రచార మాధ్యమాలను విస్తృతంగా వినియోగించుకోవాలని పేర్కొన్నారు. ఉన్నతస్థాయి సమీక్షలో ప్రభుత్వ సలహాదారు రామకృష్ణారావు, ఎంపీ వేం నరేందర్‌రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు, డీజీపీ సీవీ ఆనంద్‌తో పాటు పలువురు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. ఎల్‌నినో కారణంగా రాష్ట్రంలో తీవ్రమైన సంక్షోభం తలెత్తే అవకాశం ఉందని హెచ్చరించారు. నీటిని, విద్యుత్‌ను చాలా పొదుపుగా వాడుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ప్రస్తుతం మార్కెట్లో విద్యుత్ అందుబాటులో లేదని, అందువల్ల విద్యుత్‌పై ఆధారపడిన పనులను తాత్కాలికంగా వాయిదా వేసుకోవడం మంచిదని సూచించారు. నీటి వృథాను అరికట్టేందుకు కఠిన చర్యలు తీసుకోవాలని, ఒక్క నీటిబొట్టు కూడా వృథా కాకుండా చూడాలని స్పష్టం చేశారు. గ్రామస్థాయి నుంచి రాష్ట్రస్థాయి వరకు మీడియా, సినిమా, సోషల్ మీడియా ద్వారా ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలని ఆదేశించారు.ఎల్‌నినో ప్రభావం, తీసుకోవాల్సిన చర్యలపై మరింత లోతుగా చర్చించేందుకు అక్టోబర్ 12న అనధికారిక మంత్రివర్గ సమావేశం నిర్వహించాలని నిర్ణయించారు. దీని తర్వాత రైతులతో కూడా సీఎం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించనున్నారు. దీర్ఘకాలిక ప్రణాళిక ఖరారు కోసం అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేయాలని కూడా ప్రభుత్వం యోచిస్తోంది.ఎల్‌నినో కారణంగా రాష్ట్రంలో సాధారణం కంటే 17 శాతం తక్కువ వర్షపాతం నమోదైందని, దాదాపు 235 మండలాల్లో కరవు ఛాయలు అలముకున్నాయని అధికారులు నివేదికల్లో పేర్కొన్నారు. ఇప్పటికే ఈ అంశంపై కేబినెట్ సబ్-కమిటీ ఒక కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేసింది. కరవు ప్రభావిత మండలాలను ఆదుకునేందుకు రూ.20,000 కోట్ల ప్రత్యేక ప్యాకేజీని ప్రకటించాలని కేంద్రాన్ని కోరుతూ రాష్ట్ర అసెంబ్లీలో తీర్మానం చేసిన విషయాన్ని అధికారులు గుర్తుచేశారు. అక్టోబర్ 12న జరిగే సమావేశంలో వ్యవసాయం, సాగు, తాగునీటి లభ్యత, విద్యుత్ డిమాండ్, తక్షణ ఉపశమన చర్యలపై రైతు సంఘాలు, నిపుణుల సలహాలు కూడా తీసుకోనున్నారు.అవసరమైతే విద్యుత్ కొనుగోలు చేసేందుకు ప్రభుత్వం ఎంత ఖర్చు చేసేందుకైనా సిద్ధంగా ఉందన్నారు ముఖ్యమంత్రి. అయితే మార్కెట్‌లో విద్యుత్ అందుబాటులో లేకపోవడం ఆందోళనకరమైన అంశమని పేర్కొన్నారు. అందుబాటులో ఉన్న విద్యుత్‌ను పొదుపుగా వినియోగించాల్సిన అవసరం ఉందని చెప్పుకొచ్చారు. విద్యుత్‌పై ఆధారపడే పనులను సాధ్యమైనంత వరకు తాత్కాలికంగా వాయిదా వేసుకునేలా అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. భవిష్యత్తులో తాగునీరు, సాగునీటి సమస్యలు తీవ్రతరం కాకుండా ఇప్పటి నుంచే జాగ్రత్తలు తీసుకోవాలని సీఎం ఆదేశించారు. చుక్క నీరు కూడా వృథా కాకుండా చర్యలు చేపట్టాలని స్పష్టం చేశారు. నీటి లభ్యత, వ్యవసాయ అవసరాలు, విద్యుత్ వినియోగం వంటి అంశాలను దృష్టిలో ఉంచుకుని సమగ్ర ప్రణాళిక రూపొందించాలని సూచించారు.ఎల్‌నినో ప్రభావం, దాని వల్ల ఎదురయ్యే సమస్యలపై ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించాలని రేవంత్ రెడ్డి తెలిపారు. సినిమా, మీడియా, కళాజాతలతో పాటు వివిధ మాధ్యమాలను ఉపయోగించుకోవాలని పేర్కొన్నారు. గ్రామస్థాయి నుంచి రాష్ట్రస్థాయి వరకు ప్రజలకు అవగాహన కల్పించి నీరు, విద్యుత్ పొదుపులో వారిని భాగస్వాములను చేయాలని దిశానిర్దేశం చేశారు. ఎల్‌నినో ప్రభావంతో ఎదురయ్యే సవాళ్లను ముందుగానే గుర్తించి, తాగునీరు, సాగునీరు, వ్యవసాయం, విద్యుత్ రంగాల్లో ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని రేవంత్ స్పష్టం చేశారు.

ప్రపంచ మార్కెట్‌పై తెలంగాణ కన్ను..

మొదటి పేజి తరువాయి

ఈ సదస్సులో పాల్గొన్న రాష్ట్ర పౌరసరఫరాల శాఖ కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర మాట్లాడుతూ, తెలంగాణ బియ్యాన్ని నేరుగా కొనుగోలు చేసేందుకు ముందుకు రావాలని అంతర్జాతీయ రిటైలర్లు, ఫుడ్ కంపెనీలు, ఎగుమతిదారులను ఆహ్వానించారు. కేవలం దేశీయంగా మిగులు నిల్వలను నిర్వహించడమే కాకుండా, అంతర్జాతీయ మార్కెట్లలో అధిక విలువను సృష్టించడంపై దృష్టి సారించామని ఆయన వివరించారు. దేశీయ ఆహార భద్రతకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ఈ ప్రణాళికలు అమలు చేస్తామని తెలిపారు.గత సీజన్‌లో తెలంగాణలో 18.5 మిలియన్ టన్నుల వరి ఉత్పత్తి జరిగిందని, ఇది దేశ మొత్తం ఉత్పత్తిలో దాదాపు 12 శాతమని స్టీఫెన్ రవీంద్ర పేర్కొన్నారు. విదేశీ వినియోగదారుల అభిరుచులకు అనుగుణంగా అధిక నాణ్యత కలిగిన సన్న, మేలురకం బియ్యాన్ని బ్రాండెడ్, ట్రేసబుల్ (ఎక్కడ పండిందో గుర్తించే వీలున్న) పద్ధతిలో



సరఫరా చేసేందుకు సిద్ధంగా ఉన్నామని ప్రకటించారు. గత ఏడాది ఫిలిప్పీన్స్‌కు 30,000 టన్నుల బియ్యాన్ని విజయవంతంగా ఎగుమతి చేసిన అనుభవంతో ఈ కొత్త ప్రయత్నాలు ముమ్మరం చేసినట్లు అధికారులు తెలిపారు.

పెరుగుతున్న దేశీయ ధరలు, మిల్లర్ల ఆందోళన

ఒకవైపు ప్రభుత్వం ఎగుమతులపై దృష్టి సారిస్తుండగా, మరోవైపు రాష్ట్రంలో సన్న బియ్యం ధరలు సామాన్యులకు చుక్కలు చూపిస్తున్నాయి. 'సన్న బియ్యం' పీడీఎస్ పథకం కింద ప్రభుత్వం పెద్ద ఎత్తున ధాన్యం సేకరించడం, కొన్ని జిల్లాల్లో వరి సాగు తగ్గడం, ఎల్ నినో ప్రభావంపై ఆందోళనల కారణంగా బహిరంగ మార్కెట్‌లో బియ్యం లభ్యత తగ్గింది. దీంతో కొద్ది వారాల క్రితం కిలో రూ.70 ఉన్న సన్న బియ్యం ధర ఇప్పుడు రూ.80-82కి చేరింది. 25 కిలోల బస్తా ధర రూ.2,150 సమీపంలో పలుకుతోంది.ఇదే సమయంలో, ఇతర రాష్ట్రాలతో పోలిస్తే సేకరణ వ్యయం అధికంగా ఉండటంతో ఎగుమతుల్లో పోటీని తట్టుకోలేకపోతున్నామని కొందరు మిల్లర్లు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. థాయ్‌లాండ్, వియత్నాం నుంచి తక్కువ ధరకే బియ్యం అందుబాటులో ఉండటం మధ్యప్రాచ్యం, పశ్చిమాఫ్రికా మార్కెట్లలో భారత బియ్యంపై ప్రభావం చూపుతోందని వారు పేర్కొంటున్నారు. అయితే, దేశీయ అవసరాలు, రైతుల నుంచి ధాన్యం సేకరణకు తొలి ప్రాధాన్యం ఇస్తూనే ఎగుమతి అవకాశాలను అన్వేషిస్తామని ప్రభుత్వం స్పష్టం చేస్తోంది.

మహబూబాబాద్ జిల్లాలో తీవ్ర విషాదం..

మొదటి పేజి తరువాయి

సమాచారం అందుకున్న వెంటనే పోలీసులు ఘటనా స్థలానికి చేరుకున్నారు. స్థానికుల సహాయంతో మృతదేహాలను బావిలో నుంచి వెలికితీశారు. అనంతరం కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. ఈ ముగ్గురి మృతికి గల కారణాలను తెలుసుకునేందుకు విచారణ జరుపుతున్నారు. కుటుంబ కలహాలు ఏమైనా ఉన్నాయా లేదా ఇది ప్రమాదవశాత్తు జరిగిందా అనే కోణంలో ఆరా తీస్తున్నారు.ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు వ్యక్తులు ఇలా అనుమానాస్పద స్థితిలో మరణించడంతో గ్రామంలో విషాద ఛాయలు అలముకున్నాయి. పోలీసుల దర్యాప్తు పూర్తయితే గానీ ఈ ఘటన వెనుక ఉన్న అసలు కారణాలు తెలిసే అవకాశం లేదు.



ప్రకృతి సేద్యంలో దేశంలోనే ఏపీ అగ్రస్థానం

మొదటి పేజి తరువాయి

కొందరు గతంలో ఇది విజయవంతం కాదని దుష్ప్రచారం చేసినా, రైతులు అద్భుతమైన ఫలితాలు సాధించారని కొనియాడారు. రసాయన ఎరువులతో భూసారం క్షీణించి, సాగు ఖర్చులు పెరిగి రైతులకు భారం అవుతోందన్నారు. కానీ ప్రకృతి సేద్యం ద్వారా పెట్టుబడి వ్యయం తగ్గి ఆదాయం గణనీయంగా పెరుగుతోందని వివరించారు."రసాయన ఎరువులతో పోలిస్తే ప్రకృతి వ్యవసాయం ద్వారా రైతులకు సగటున 47 శాతం మేర ఆదాయం పెరిగింది. పత్తి పంటలో 96 శాతం, కందుల్లో 87 శాతం నికర ఆదాయం లభించింది. తీవ్రమైన కరవు పరిస్థితులను సైతం తట్టుకుని ఈ విధానంలో మంచి దిగుబడులు వస్తున్నాయి," అని చంద్రబాబు తెలిపారు. రాష్ట్రంలో ప్రకృతి సాగు విధానాలను అధ్యయనం చేసేందుకు ఇతర రాష్ట్రాలు, దేశాల నుంచి ప్రతినిధులు వస్తున్నారని పేర్కొన్నారు. ప్రకృతి సేద్యంలో గుజరాత్ కంటే ఏపీ ముందంజలో ఉందని ఇటీవల ప్రధాని నరేంద్ర మోదీ స్వయంగా ప్రశంసించారని గుర్తుచేశారు.గత ఏడాదితో పోలిస్తే రాష్ట్రంలో రసాయన ఎరువుల వినియోగం 2.28 శాతం తగ్గిందని, దీనికి గాను కేంద్రం నుంచి రావాల్సిన రూ.218 కోట్ల ప్రోత్సాహకాల కోసం ఇప్పటికే లేఖ రాశామని చంద్రబాబు వెల్లడించారు. ఎల్ నినో ప్రభావాన్ని తగ్గించేందుకు అనంతపురం జిల్లాలో 10 లక్షల పంట కుంటలు, చెక్ డ్యామ్‌లు తవ్వించామని, నదుల అనుసంధానంతో వర్షాభావ పరిస్థితులను కూడా అధిగమించవచ్చని అన్నారు. కషాయం, జీవామృతం తయారీకి అవసరమైన దేశీయ ఆవుల కోసం మరిన్ని గోకులాలను నిర్మిస్తామని హామీ ఇచ్చారు. ప్రకృతి సేద్యాన్ని ముందుకు తీసుకెళ్తున్న రైతులే తనకు అసలైన స్ఫూర్తి అని, వారి కృషి అభినందనీయమని ముఖ్యమంత్రి పేర్కొన్నారు.

బీఆర్ఎస్ తప్పుడు ప్రచారాన్ని ప్రజలు నమ్మలేదు

మొదటి పేజి తరువాయి

ఈ అంశంపై ఆయన 'ఎక్స్' (ట్విట్టర్) వేదికగా స్పందించారు. 2026-27 ఆర్థిక సంవత్సరంలో ఏప్రిల్ నుంచి ఆగస్టు మధ్య కాలంలో వ్యవసాయ, వ్యవసాయేతర ఆస్తుల రిజిస్ట్రేషన్ల ద్వారా ప్రభుత్వ ఆదాయం భారీగా పెరిగిందని వివరించారు. గత ఏడాదితో పోలిస్తే స్టాంపులు, రిజిస్ట్రేషన్ల శాఖ ఆదాయం 21.86 శాతం వృద్ధి చెందిందని తెలిపారు. ఈ గణాంకాలే ప్రభుత్వ పనితీరుకు, సీఎం రేవంత్ రెడ్డి పాలనా సామర్థ్యానికి నిదర్శనమని స్పష్టం చేశారు.రాజకీయ లబ్ధి కోసం భూములపై బీఆర్ఎస్ చేసిన అసత్య ప్రచారాలను, ఆరోపణలను ప్రజలు నమ్మలేదని పొంగులేటి అన్నారు. బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో జరిగిన భూ అక్రమాలను తమ ప్రభుత్వం వెలికితీస్తోందని తెలిపారు. దశాబ్దాలుగా పెండింగ్‌లో ఉన్న భూ సమస్యలకు శాశ్వత పరిష్కారాలు చూపుతూ, ప్రజలకు వివాదరహిత భూములను అందించేందుకు కృషి చేస్తున్నామని ఆయన వివరించారు.

ప్రతిపక్షాల తీరుపై వెంకయ్యనాయుడు అసంతృప్తి

మొదటి పేజి తరువాయి

ఎన్నికల్లో గెలిస్తే తమ ఘనతగా చెప్పుకోవడం, ఓటమి పాలైతే ఈవీఎంలను నిందించడం కొన్ని పార్టీలకు అలవాటుగా మారిందని ఆయన వ్యాఖ్యానించారు. ఎన్నికల సంఘం ఒక స్వతంత్ర సంస్థ అని, దానిని వీధుల్లోకి లాగడం దేశ ప్రతిష్టకు మంచిది కాదని అన్నారు. ఎన్నికల సంఘం సభ్యులంతా ఐక్యంగా ఉన్నామని చెబుతున్నా, ప్రతిపక్షాలు ఎందుకు ఆందోళన చేస్తున్నాయో అర్థం కావడం లేదని వెంకయ్యనాయుడు అభిప్రాయపడ్డారు.

తెలంగాణలో ఘనంగా ప్రారంభమైన బతుకమ్మ సంబరాలు



మొదటి పేజి తరువాయి


ఈ ఉత్సవాల కోసం తెలంగాణ ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా విస్తృత ఏర్పాట్లు చేసింది. ప్రధాన కూడళ్లను, ప్రభుత్వ కార్యాలయాలను ప్రత్యేక విద్యుత్ దీపాలతో అలంకరించింది. అక్టోబర్ 18న హైదరాబాద్‌లోని ట్యాంక్ బండ్‌పై ప్రధాన సద్దుల బతుకమ్మ కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. సచివాలయం సమీపంలోని అమరవీరుల స్థూపం నుంచి మహిళలు బతుకమ్మలతో ఊరేగింపుగా బయలుదేరి, ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఘాట్ల వద్ద నిమజ్జనం చేస్తారు. ఈ కార్యక్రమానికి భారీగా తరలివచ్చే ప్రజల కోసం ట్రాఫిక్ మళ్లింపు, బారికేడ్ల ఏర్పాటు వంటి పటిష్ఠమైన భద్రతా ఏర్పాట్లు చేస్తున్నారు.ఇక రాష్ట్రంలోని అన్ని జిల్లాలు, గ్రామాలు, పట్టణాల్లోని పాఠశాలల్లోనూ వేడుకలు ఘనంగా జరుగుతున్నాయి. తంగేడు, గునుగు వంటి సంప్రదాయ పూలతో బతుకమ్మలను పేరుస్తూ, తెలంగాణ సాంస్కృతిక వైభవాన్ని చాటుతున్నారు.

ఢిల్లీని పాకిస్థాన్‌కు అప్పగించారా?

మొదటి పేజి తరువాయి

శాంతియుతంగా నిరసన తెలిపేందుకు వచ్చిన వారిని అణచివేసేందుకు 50 వేల నుంచి 75 వేల మంది పోలీసు, ఇతర భద్రతా సిబ్బందిని మోహరించి సాధారణ జనజీవనాన్ని స్తంభింపజేయడం అన్యాయమని అన్నారు. కేంద్రం తప్పులను కప్పిపుచ్చుకునే ప్రయత్నం చేస్తే తీవ్ర పరిణామాలు తప్పవని హెచ్చరించారు. ప్రస్తుత కేంద్రం పరిస్థితి ముందు నుయ్యి, వెనుక గొయ్యిలా తయారైందని వ్యాఖ్యానించారు. ఈ పరిణామాలపై న్యాయ నిపుణులు, సుప్రీంకోర్టు కూడా స్పందిస్తున్నాయని గుర్తుచేశారు.ఇదే సమయంలో, తెలంగాణ ఆర్టీసీ కార్మిక సంఘం గుర్తింపు ఎన్నికల్లో ఏఐటీయూసీ అనుబంధ ఎంప్లాయీస్ యూనియన్ విజయం సాధించడంపై నారాయణ సంతోషం వ్యక్తం చేశారు. అయితే, ఈ ఎన్నికలను కమ్యూనిస్టులకు వ్యతిరేకంగా రాజకీయ పోటీగా మార్చిన కాంగ్రెస్ పార్టీపై ఆయన విమర్శలు గుప్పించారు. అధికార అహంకారంతో కమ్యూనిస్టులను ఓడించాలని పిలుపునివ్వడం సరికాదన్నారు. ప్రజల ఉద్యమాలను అణచివేతతో ఆపలేరని, కేంద్రం తన తప్పులను సరిదిద్దుకోవాలని నారాయణ డిమాండ్ చేశారు.

భక్తులకు టీటీడీ శుభవార్త.. బ్రహ్మోత్సవాల్లో వీఐపీ సిఫార్సు లేఖలు బంద్



నేటి నుంచి తిరుమల శ్రీవారి నవరాత్రి బ్రహ్మోత్సవాలు సామాన్యుల కోసం ఆర్జిత సేవలు, వీఐపీ దర్శనాలు రద్దు రేపు ఉదయం బంగారు తిరుచి, రాత్రి పెద్దశేష వాహన సేవ

సర్వదర్శనానికి 8 గంటల సమయం

అమరావతి,(రియల్ అడ్వైజర్)

తిరుమల శ్రీవారి వార్షిక నవరాత్రి బ్రహ్మోత్సవాలు నేటి నుంచి ప్రారంభం కానున్నాయి. ఈ ఉత్సవాల సందర్భంగా సామాన్య భక్తులకు ప్రాధాన్యమిస్తూ తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) అన్ని రకాల ఆర్జిత సేవలను, వీఐపీ బ్రేక్ దర్శనాలను రద్దు చేసింది. ఈ రాత్రి 7 గంటలకు సేనాధిపతి విష్వక్సేనుల వారి ఊరేగింపుతో బ్రహ్మోత్సవాలకు శాస్త్రోక్తంగా అంకురార్పణ జరగనుంది.అక్టోబర్ 20వ తేదీ వరకు ఈ ఉత్సవాలు వైభవంగా నిర్వహించనున్నారు. రేపు (సోమవారం) ఉదయం 9 గంటలకు బంగారు తిరుచి ఊరేగింపు, రాత్రి 7 గంటలకు బ్రహ్మోత్సవాలలో తొలి వాహనమైన పెద్దశేష వాహన సేవ జరగనుంది. ఉత్సవాల నేపథ్యంలో ఈ నెల 20వ తేదీ వరకు ఎలాంటి ఆర్జిత సేవలు, ప్రత్యేక దర్శనాలు ఉండవని టీటీడీ స్పష్టం చేసింది. స్వయంగా వచ్చే ప్రొటోకాల్ ప్రముఖులు మినహా, వీఐపీ బ్రేక్ దర్శనాలకు సంబంధించిన సిఫార్సు లేఖలను స్వీకరించబోమని అధికారులు వెల్లడించారు.ప్రస్తుతం తిరుమలలో భక్తుల రద్దీ కొనసాగుతోంది. సర్వదర్శనం కోసం 16 కంపార్ట్‌మెంట్లలో భక్తులు వేచి ఉన్నారు. టోకెన్లు లేని భక్తులకు స్వామివారి దర్శనానికి సుమారు 8 గంటల సమయం పడుతోంది. నిన్న (శనివారం) 79,737 మంది భక్తులు స్వామివారిని దర్శించుకోగా, హుండీ ద్వారా రూ. 3.71 కోట్ల ఆదాయం లభించింది.

మార్గనిర్దేశం చేసేందుకు సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్



సమస్యల పరిష్కారానికి గ్రీవెన్స్
నగరంలోని పారిశ్రామిక వాడల అభివృద్ధికి చర్యలు
ఎల్ యూబీ ఎంఎస్ఎంఈ సౌత్ ఇండియా సమ్మిట్‌లో మంత్రి శ్రీధర్‌బాబు

హైదరాబాద్,(సామాన్యుడిర అస్త్రం)

రాష్ట్రంలోని సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమల(ఎంఎస్ఎంఈ)ను మరింత బలోపేతం చేసేందుకు ప్రత్యేకంగా 'సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్'ను ఏర్పాటు చేస్తామని ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబువెల్లడించారు. ఈ కేంద్రం ద్వారా 'మేడ్ ఇన్ తెలంగాణ' బ్రాండ్ విశ్వవ్యాప్తమయ్యేలా ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, మార్కెట్ అవకాశాలు, పెట్టుబడుల అనుసంధానం తదితర అంశాల్లో ఎంఎస్ఎంఈలకు మార్గ నిర్దేశం చేస్తామన్నారు. లఘు ఉద్యోగ్ భారతి(తెలంగాణ) ఆధ్వర్యంలో బంజారాహిల్స్‌లోని తాజ్ డెక్కన్‌లో శనివారం నిర్వహించిన 'ఎల్ యూబీ ఎంఎస్ఎంఈ సౌత్ ఇండియా సమ్మిట్'ను ఆయన లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్‌బాబు మాట్లాడుతూ.. ఎంఎస్ఎంఈలు లక్షలాది కుటుంబాలకు జీవనోపాధి కల్పిస్తూ పారిశ్రామికాభివృద్ధిలో కీలకపాత్ర పోషిస్తున్నాయన్నారు. రాష్ట్రంలో ఈ రంగం అభివృద్ధికి తమ ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యమిస్తున్నదని పేర్కొన్నారు.దేశంలోనే తొలిసారిగా ఎంఎస్ఎంఈ పాలసీ తీసుకొచ్చిన ఘనత తెలంగాణకే దక్కిందన్నారు. క్షేత్రస్థాయిలో ఎంఎస్ఎంఈలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి, వాటికి ఆచరణాత్మక పరిష్కారాలు చూపించేందుకు నెలకోసారి ప్రత్యేకంగా గ్రీవెన్స్ డే నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని మంత్రి పేర్కొన్నారు. హైదరాబాద్‌తో పాటు శివారు ప్రాంతాల్లోని పారిశ్రామిక వాడల అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు.తెలంగాణ ఎంఎస్ఎంఈ ఉత్పత్తులను జాతీయ, అంతర్జాతీయ మార్కెట్లతో అనుసంధానం చేసేందుకు ప్రణాళికాబద్ధంగా కృషి చేస్తున్నామని వివరించారు. మారుతున్న మార్కెట్ అవసరాలకు అనుగుణంగా నాణ్యత, సాంకేతికత, నైపుణ్యాభివృద్ధి, ఉత్పత్తి సామర్థ్యం పెంపుపై ఎంఎస్ఎంఈలు దృష్టి సారించాలని సూచించారు. కార్యక్రమంలో ఎస్ బీఐ ఎండీ రామ్మోహన్ రావు, లఘు ఉద్యోగ్ భారతి(తెలంగాణ) ప్రతినిధులు వై.వెంకటేశ్వర్లు, కే.నరేంద్రనాథ్ దత్, ఓం అనూజ్ ఖదేల్వాల్ తదితరులు పాల్గొన్నారు.

బస్టాండ్లు, రైల్వే స్టేషన్లలో కిటకిట



ప్రైవేట్ దందాపై ప్రయాణికుల ఆగ్రహం

హైదరాబాద్(సామాన్యుడిర అస్త్రం)

: దసరా పండుగ వేళ భాగ్యనగరం ఒక్కసారిగా బోసిపోతున్నది. నిత్యం రద్దీతో, వాహనాల హోరుతో కిక్కిరిసిపోయే హైదరాబాద్ ప్రధాన రహదారులన్నీ(ఇప్పుడు ప్రశాంతంగా కనిపిస్తున్నాయి. పాఠశాలలు, కళాశాలలకు సెలవులు రావడంతో నగరవాసులు కుటుంబసమేతంగా సొంతూళ్లకు వెళ్తున్నారు. సాధారణ రోజుల్లో ట్రాఫిక్ కష్టాలతో సతమతమయ్యే వాహనదారులకు దసరా సెలవులు పెద్ద ఊరటనిచ్చాయి. ట్రావెల్ గైడ్స్ చదవండిరోడ్లన్నీ ఖాళీగా ఉండటంతో నగరంలో ప్రయాణాలు సాఫీగా సాగుతున్నాయి. అయితే, సొంతూళ్లకు వెళ్లాలనుకునే ప్రయాణికులకు మాత్రం బస్టాండ్లు, రైల్వే స్టేషన్లలో కష్టాలు తప్పడం లేదు. మహాత్మా గాంధీ బస్ స్టేషన్, జూబ్లీ బస్ స్టేషన్ తో పాటు ఉప్పల్, ఎల్బీనగర్, ఆరాంఘర్ ప్రాంతాలు ప్రయాణికులతో కిటకిటలాడుతున్నాయి. సికింద్రాబాద్, కాచిగూడ, చర్లపల్లి, నాంపల్లి రైల్వే స్టేషన్లలోనూ ఇదే పరిస్థితి కనిపిస్తోంది. బస్సులు, రైళ్ల కోసం ప్రయాణికులు గంటల తరబడి పడిగాపులు కాయాల్సి వస్తోంది.పండుగ రద్దీని దృష్టిలో ఉంచుకొని టీజీఎస్ఆర్టీసీ దాదాపు 7 వేల ప్రత్యేక బస్సులను నడుపుతున్నట్లు ప్రకటించింది. గ్రేటర్ ఆర్టీసీ అదనపు సర్వీసులను కూడా అందుబాటులోకి తెచ్చింది. అయినప్పటికీ కొన్ని ప్రాంతాలకు వెళ్లేవారికి బస్సుల కొరత తీవ్రంగా వేధిస్తోంది. రద్దీకి తగినట్లుగా మరిన్ని సర్వీసులు నడపాలని, అధికారులు క్షేత్రస్థాయిలో పర్యవేక్షించి ఇబ్బందులు తొలగించాలని ప్రయాణికులు విజ్ఞప్తి చేస్తున్నారు.ఆర్టీసీ బస్సుల్లో సీట్లు దొరక్కపోవడం, రద్దీ కారణంగా చాలామంది ప్రైవేట్ ట్రావెల్స్, ఇతర వాహనాలను ఆశ్రయిస్తున్నారు. దీన్ని ఆసరాగా చేసుకున్న కొన్ని ప్రైవేట్ ట్రావెల్స్ సంస్థలు అడ్డగోలు వసూళ్లకు పాల్పడుతున్నాయి.

ఎల్‌నినో ఎఫెక్ట్.. ఇప్పటి నుంచే కార్యాచరణ

హైదరాబాద్,(సామాన్యుడిర అస్త్రం)

తెలంగాణలో ఎల్‌నినో ప్రభావం, వర్షాభావ పరిస్థితులపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దృష్టి సారించారు. తక్కువ వర్షపాతం కారణంగా రైతులు ఎదుర్కొంటున్న సమస్యలు, కరవు నివారణ చర్యలపై అధికారులతో సమీక్షకు ప్రభుత్వం సిద్ధమవుతోంది.మ్యాప్‌లు చూడండిఎల్‌నినో ప్రభావం నేపథ్యంలో భవిష్యత్తులో ఎదురయ్యే వాతావరణ, నీటి వనరులు, విద్యుత్, వ్యవసాయ సంబంధిత సవాళ్లను ముందుగానే అంచనా వేసి సమగ్ర కార్యాచరణ ప్రణాళిక రూపొందించాల్సిన అవసరం ఉందని సీఎం పేర్కొన్నారు. రాబోయే జూన్ వరకు తాగునీటి సరఫరా, సాగునీటి నిర్వహణ, పంటల రక్షణ, విద్యుత్ వినియోగం వంటి కీలక అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు.



నీటి నిర్వహణకు ప్రాధాన్యం

నీటి కొరత తలెత్తకుండా అందుబాటులో ఉన్న వనరులను సమర్థంగా వినియోగించుకోవాలని. ప్రతి చుక్క నీటిని సంరక్షించేలా చర్యలు చేపట్టడంతో పాటు వర్షపు నీటి నిల్వ, చెరువుల పరిరక్షణ, లీకేజీల నియంత్రణ, నీటి పునర్వినియోగంపై దృష్టి పెట్టాలని రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. తాగునీటికి ప్రాధాన్యమిస్తూ సాగునీటిని అవసరాలకు అనుగుణంగా ప్రణాళికాబద్ధంగా వినియోగించాలని తెలిపారు

విద్యుత్ పాదుపే కీలకం

ఎండల తీవ్రత పెరిగి విద్యుత్ డిమాండ్ అధికమైతే సరఫరాపై ఒత్తిడి ఏర్పడే అవకాశం ఉంది. అవసరమైన విద్యుత్‌ను కొనుగోలు చేసేందుకు నిధులు ఉన్నా, మార్కెట్‌లో తగినంత విద్యుత్ లభ్యత లేకపోతే సమస్య మరింత క్లిష్టమవుతుంది. అందువల్ల విద్యుత్ పొదుపుపై ఇప్పటి నుంచే దృష్టి పెట్టాలి. అత్యవసరం కాని విద్యుత్ ఆధారిత పనులను సాధ్యమైన మేరకు వాయిదా వేయడం, అనవసర వినియోగాన్ని తగ్గించడం, వ్యవసాయం, తాగునీటి సరఫరా, ఆసుపత్రులు వంటి కీలక అవసరాలకు అంతరాయం కలగకుండా ప్రణాళిక రూపొందించడం అవసరం.

వ్యవసాయానికి ముందస్తు భరోసా

వాతావరణ అంచనాలకు అనుగుణంగా పంటల ప్రణాళిక, తక్కువ నీటితో పండే పంటలపై అవగాహన, సూక్ష్మ సేద్యం, నేలలో తేమ సంరక్షణ వంటి అంశాలకు ప్రాధాన్యం ఇవ్వాలి. రైతులకు వాతావరణ సమాచారం, సాగు సలహాలు, నీటి లభ్యతపై ముందస్తు సమాచారం అందేలా వ్యవస్థను బలోపేతం చేయాలి.

ప్రజల భాగస్వామ్యంతో అవగాహన

ఎల్‌నినో ప్రభావం, నీటి సంరక్షణ, విద్యుత్ పొదుపుపై గ్రామస్థాయి నుంచి రాష్ట్రస్థాయి వరకు విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలి. సినిమా, టెలివిజన్, పత్రికలు, డిజిటల్ మీడియా, కళాజాతాలు, స్థానిక ప్రజా సంఘాల ద్వారా ప్రజలకు సందేశాన్ని చేరవేయాలి. ప్రతి గ్రామంలో నీరు, విద్యుత్ వినియోగంపై స్థానిక కార్యాచరణ రూపొందించి ప్రజలను భాగస్వాములను చేయాలి.

సంక్షోభం రాకముందే సన్నద్ధత

కోవిడ్ సమయంలో అనుసరించిన సమన్వయ విధానాల నుంచి పాఠాలు తీసుకుంటూ, ఎల్‌నినో సంబంధిత సంభావ్య సవాళ్ల కోసం శాఖల మధ్య సమన్వయం, నిరంతర పర్యవేక్షణ, అత్యవసర స్పందన వ్యవస్థను సిద్ధం చేయాలి. నీటి నిల్వలు, విద్యుత్ డిమాండ్, పంటల పరిస్థితులపై క్రమం తప్పకుండా సమీక్షలు నిర్వహించి అవసరమైనప్పుడు ప్రణాళికను సవరించాలి. ఎల్‌నినో ప్రభావం ఎంత తీవ్రంగా ఉంటుందనేది వాతావరణ పరిస్థితులు, ప్రాంతీయ మార్పులపై ఆధారపడి ఉంటుంది. అయినప్పటికీ ముందస్తు ప్రణాళిక, వనరుల పొదుపు, ప్రజల భాగస్వామ్యంతో సంభావ్య నష్టాలను తగ్గించే అవకాశం ఉంది. సంక్షోభం వచ్చిన తర్వాత స్పందించడం కంటే, అది తలెత్తకుండా ముందుగానే సన్నద్ధం కావడమే కీలకం.

బేబీ రుక్సానాకు మెరుగైన వైద్యం, ఆమె తల్లికి ఉద్యోగం కల్పిస్తాం: మంత్రి దామోదర



హైదరాబాద్,(సామాన్యుడిర అస్త్రం)

గాంధీ హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న బేబీ రుక్సానా ఆరోగ్య పరిస్థితిపై తెలంగాణ మంత్రి దామోదర్ రాజనర్సింహ) ఆరా తీశారు. మంత్రి ఆదేశాలతో ఆయన కార్యాలయ అధికారులు శనివారం ఉదయం గాంధీ హాస్పిటల్‌కు వెళ్లి పాప, ఆమె కుటుంబ సభ్యులను పరామర్శించారు. హాస్పిటల్ సూపరింటెండెంట్, డాక్టర్ ఉషారాణితో మంత్రి ఫోన్‌లో మాట్లాడి పాప ఆరోగ్య పరిస్థితి గురించి అడిగి తెలుసుకున్నారు. పాపకు పుట్టుకతోనే పెద్ద పేగు సమస్య ఉందని, ఈ సమస్యకు చిన్నారికి పుట్టినప్పుడే నీలోఫర్‌లో సర్జరీ చేశారని ఉషారాణి తెలిపారు.ఇటీవలే గాంధీలో పాపకు మరో సర్జరీ జరిగిందని, మరో మూడు నెలల తర్వాత ఇంకొక సర్జరీ చేయాల్సి ఉందని ఆమె వివరించారు. చిన్నారికి చికిత్స విషయంలో ఎలాంటి సమస్య లేదని తెలిపారు. ప్రస్తుతం ఆమె ఆరోగ్యంగా ఉన్నారని చెప్పారు. కుటుంబ కలహాలు, ఆర్థిక పరిస్థితుల వల్లే రుక్సానా తల్లి ఈ కఠిన నిర్ణయం తీసుకుందని ఉషారాణి తెలిపారు. కుటుంబ పరిస్థితులు, సరైన ఉపాధి లేకపోవడం వల్ల ఆర్థికంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని పాప తల్లి మంత్రి కార్యాలయ అధికారులకు తెలిపారు.భర్త వదిలేసి వెళ్లిపోయాడని, అద్దె ఇంట్లో ఉంటూ, దొరికిన పని చేసుకుంటూ తానే ఇద్దరు ఆడపిల్లలను పోషించుకుంటున్నానని రుక్సానా తల్లి ఆవేదన వ్యక్తం చేశారు. ఏదైనా ఉపాధి కల్పించాలని ఆమె కోరగా, ఈ విషయాన్ని అధికారులు మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే మంత్రి సానుకూలంగా స్పందించారు. చిన్నారి తల్లికి గాంధీ హాస్పిటల్‌లోనే, ఆమె అర్హతకు తగిన ఉద్యోగం కల్పించాలని సూపరింటెండెంట్ ఉషారాణికి సూచించారు. పాపకు గాంధీలోనే పూర్తిస్థాయిలో మెరుగైన చికిత్స అందించాలని ఆదేశించారు. రుక్సానా తల్లికి వారం రోజుల్లో ఉద్యోగం కల్పిస్తామని ఉషారాణి భరోసా ఇచ్చారు.

తెలంగాణకు 2.981 టీఎంసీలు ఇవ్వండి

హైదరాబాద్,(సామాన్యుడిర అస్త్రం)

ఎల్‌నినో ప్రభావంతో జోగులాంబ-గద్వాల జిల్లా అలంపూర్ అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో నీటి ఎద్దడిని అధిగమించడానికి 2.981 టీఎంసీల నీటిని విడుదల చేయాలని తుంగభద్ర బోర్డు కార్యదర్శికి రాష్ట్ర నీటి పారుదలశాఖ ఈఎన్‌సీ రమేశ్‌బాబు లేఖ రాశారు. ఈ నెల 10 నుంచి 24వ తేదీ వరకు 15 రోజులు నీటిని విడుదల చేయాలని శుక్రవారం రాసిన లేఖలో విజ్ఞప్తి చేశారు. తొలి 5 రోజులకు రోజుకు 2500 క్యూసెక్కుల చొప్పున, తరువాత ఐదు రోజులు 2300 క్యూసెక్కులు, చివరి ఐదు రోజులు 2100 క్యూసెక్కుల చొప్పున నీటిని విడుదల చేయాలన్నారు. పంటలు సాగు చేసుకున్న రైతులు సాగునీటి కోసం వేచి చూస్తున్నారన్న రమేశ్ బాబు.. సాగు, తాగునీటికి ఇబ్బంది లేకుండా ఈ నీరు ఉపయోగపడుతుందన్నారు.

టీజీ జెన్కోకు రాష్ట్ర స్థాయి అవార్డు

సమాచార హక్కు చట్టం-2005 అమలులో ప్రతిభ చూపినందుకు తెలంగాణ విద్యుత్తు ఉత్పాదక సంస్థ (టీజీ జెన్కో)కు రాష్ట్ర స్థాయి అవార్డు లభించింది. ఆర్టీఐ కింద



స్వచ్ఛందంగా సమాచార వెల్లడిలో ప్రతిభ చూపినందుకు ఈ అవార్డు దక్కిందని సంస్థ సీఎండీ ఎస్.హరీశ్ శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. రవీంద్ర భారతిలో జరిగిన ఓ కార్యక్రమంలో గవర్నర్ శివప్రతాప్ శుక్లా చేతుల మీదుగా ఈ అవార్డు అందుకున్నట్లు చెప్పారు. జెన్కో సేవలను సమాచార కమిషన్ ప్రశంసించిందన్నారు.తెలంగాణ నార్తర్న్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ లిమిటెడ్ (టీజీ ఎన్పీడీసీఎల్) పరిధిలో కరీంనగర్ సర్కిల్ వందశాతం రియల్‌టైం ఫీడర్ మానిటరింగ్ సిస్టమ్ (ఆర్‌టీఎఫ్ఎంఎస్)తో అనుసంధానమైంది. దీంతో విద్యుత్ సరఫరాలో అంతరాయం తగ్గించడం, సమస్యలను వేగంగా గుర్తించి సమర్థవంతంగా ఫీడర్ల పనితీరు పర్యవేక్షణ, వినియోగదారులకు మెరుగైన సేవలు అందించడం లక్ష్యమని సంస్థ సీఎండీ కర్ణాటి వరుణ్‌రెడ్డి శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. కరీంనగర్ సర్కిల్ పరిధిలోని 82 సబ్ స్టేషన్లన్నీ సూపర్‌వైజరీ కంట్రోల్ అండ్ డేటా అక్విజిషన్ (స్కాడా) పరిధిలోకి వచ్చాయన్నారు.

సంక్షేమ పథకాలే బలం

ప్రతి పట్టభద్రుడిని ఓటరుగా నమోదు చేయించాలి
సర్వోత్తమ్‌రెడ్డిని మెజారిటీతో గెలిపించాలి
కాంగ్రెస్ శ్రేణులతో డిప్యూటీ సీఎం భట్టి
గెలుపు కోసం సైనికుల్లా పనిచేయాలి
మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి



హైదరాబాద్,(సామాన్యుడిర అస్త్రం)

ఖమ్మం పట్టభద్రుల ఎమ్మెల్సీ కాంగ్రెస్ అభ్యర్థి రాంరెడ్డి సర్వోత్తమ్‌రెడ్డిని(భారీ మెజారిటీతో గెలిపించేందుకు పార్టీ శ్రేణులంతా సమష్టిగా కృషి చేయాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పిలుపునిచ్చారు. పట్టభద్రుల ఓటరు నమోదు కార్యక్రమాన్ని ఉద్యమంలా చేపట్టి, అర్హులైన ప్రతి ఒక్కరినీ ఓటరుగా నమోదు చేయించాలని సూచించారు. ఖమ్మం పట్టణంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు.ఐదు శాసనసభ నియోజకవర్గాల్లో సమావేశాలు నిర్వహించాలని, ఆ తర్వాత మండల, గ్రామస్థాయిల్లో సమావేశాలు ఏర్పాటు చేసి పట్టభద్రుల ఓటరు నమోదు ప్రక్రియను వేగవంతం చేయాలని సూచించారు. ప్రతి శాసనసభ నియోజకవర్గానికి సీనియర్ నాయకుడిని ఇన్‌ఛార్జిగా నియమించి, వారి ఆధ్వర్యంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని కోరారు.కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రజలకు అందిస్తున్న ప్రయోజనాలను ఇంటింటికీ వివరించాలని భట్టి విక్రమార్క పిలుపునిచ్చారు. రాష్ట్రంలో సుమారు కోటి 15 లక్షల కుటుంబాలు ఉండగా, దాదాపు కోటి 6 లక్షల కుటుంబాలకు చెందిన 3 కోట్ల 42 లక్షల మందికి ప్రతి నెలా ఒక్కొక్కరికి ఆరు కిలోల చొప్పున సన్నబియ్యం పంపిణీ చేస్తున్నామని తెలిపారు. సుమారు 72 లక్షల మంది రైతులకు రైతు భరోసా ఆర్థిక సహాయం అందించామన్నారు.గృహజ్యోతి పథకం కింద సుమారు 53 లక్షల మందికి నెలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందిస్తున్నామని తెలిపారు. రాష్ట్రంలోని సుమారు 30 లక్షల వ్యవసాయ పంపుసెట్లకు ఉచిత విద్యుత్ సరఫరా చేస్తున్నామని పేర్కొన్నారు. సామాజిక భద్రతలో భాగంగా సుమారు 43 లక్షల మందికి చేయూత పింఛన్లు అందిస్తున్నామని తెలిపారు. రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం ద్వారా రాష్ట్రంలోని కోటి 6 లక్షల కుటుంబాలకు ఒక్కో కుటుంబానికి రూ.10 లక్షల వరకు వైద్య చికిత్స పొందే అవకాశం కల్పిస్తున్నామని వివరించారు.విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులను నేరుగా వారి ఖాతాల్లో జమ చేసే విధానాన్ని ప్రభుత్వం అమలు చేస్తోందని తెలిపారు. తొలి దశలో 4.5 లక్షల ఇందిరమ్మ ఇళ్లకు ఒక్కో ఇంటికి రూ.5 లక్షల చొప్పున ఆర్థిక సహాయం అందించే కార్యక్రమాన్ని చేపట్టామని తెలిపారు. ఇందిరమ్మ జయంతి సందర్భంగా నవంబర్ 19న ఇందిరమ్మ బీమా పథకాన్ని ప్రారంభించే దిశగా ప్రభుత్వం ముందుకు సాగుతోందని తెలిపారు. ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల ద్వారా ప్రజలకు కలుగుతున్న ప్రయోజనాలను కరపత్రాల రూపంలో రూపొందించి ప్రతి ఇంటికీ అందించాలని భట్టి విక్రమార్క పార్టీ నాయకులకు సూచించారు. రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీతో సుదీర్ఘ అనుబంధం ఉందని పేర్కొన్నారు. రాంరెడ్డి వెంకట్ రెడ్డి, దామోదర్ రెడ్డి వంటి నాయకుల కుటుంబం పార్టీకి అవసరమైన ప్రతి సందర్భంలో అండగా నిలిచిందన్నారు.సర్వోత్తమ్ రెడ్డిని కేవలం ఒక అభ్యర్థిగా కాకుండా కాంగ్రెస్ పార్టీ ప్రతినిధిగా భావించి ఆయన విజయం కోసం ప్రతి నాయకుడు, కార్యకర్త బాధ్యత తీసుకోవాలని పిలుపునిచ్చారు. సర్వోత్తమ్‌రెడ్డి గెలుపు కోసం కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి సూచించారు. ఈ సమావేశంలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఎమ్మెల్యేలు రాందాస్ నాయక్, మట్ట రాగమయి, కోరం కనకయ్య ప్రసంగించారు. ఈ సమావేశానికి డిసిసి అధ్యక్షులు నూతి సత్యనారాయణ అధ్యక్షత వహించారు

నిరుపేదకు మంత్రి కోమటిరెడ్డి భరోసా



మూగ, చెవిటి దంపతుల బిడ్డకు అండగా నిలిచి.. మెరుగైన వైద్యం
వైద్యులతో మాట్లాడి శస్త్రచికిత్స
మరో 2 లక్షల ఆర్థికసాయం
చిన్నారి విద్యా బాధ్యతలూ తనవేనని వెల్లడి

హైదరాబాద్(సామాన్యుడిర అస్త్రం)

రాష్ట్ర రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్రెడ్డిమరోసారి తన మానవతా హృదయాన్ని చాటుకున్నారు. ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్న ఓ నిరుపేద కుటుంబానికి అండగా నిలిచి, వారి చిన్నా రికి మెరుగైన వైద్యం అందేలా స్వయంగా చొరవ తీసుకున్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని పనిగిరి గ్రామానికి చెందిన జంపాల మహేష్ కుమార్, రజిత దంపతులిద్దరూ వినికిడి, మాటల సమస్యలతో బాధపడుతున్నారువారికి జన్మించిన బిడ్డ కూడా అదే సమస్యతో పుట్టడం తో ఆ తల్లిదండ్రులు తీవ్ర ఆవేదనకు గురయ్యారు. చిన్నారికి సరైన వైద్యం అందిస్తే మాట్లాడే అవకాశం ఉందని వైద్యులు చెప్పడంతో ఆ తల్లిదండ్రుల్లో ఆశ చిగురించింది. అయితే, చికిత్సకు లక్షల్లో ఖర్చవుతుందని తెలియడంతో ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న ఆ దంపతులు రెండు రోజుల క్రితం మంత్రి కోమటిరెడ్డి వెంకట్రెడ్డిని ఆశ్రయించారు. వారి ఆవేదనను అర్థం చేసుకున్న మంత్రి వెంటనే స్పందించి రూ.2 లక్షల తక్షణ సాయం అందించారు.అంతటితో ఆగకుండా, చిన్నారికి మెరుగైన వైద్యం అందించేందుకు వైద్యులతో స్వయంగా మాట్లాడి అవసరమైన చికిత్స చేయిస్తానని ఆ కుటుంబానికి ధైర్యం చెప్పారు. అంతేకాదు హైదరాబాద్‌లోని కొండాపూర్ కిమ్స్ ఆసుపత్రిలో చిన్నారిని చేర్పించి శస్త్రచికిత్స చేయించారు. చికిత్స పూర్తయిన అనంతరం మంత్రి నేడు ఆసుపత్రికి వెళ్లి చిన్నారిని ఆప్యాయం గా పలకరించి, కుటుంబ సభ్యులను పరామర్శించి, మరో 2లక్షలు సాయం అందజేశారు.చిన్నారి ఆరోగ్య పరిస్థితిని వైద్యులను అడిగి తెలుసుకున్నారు. కష్టకాలంలో తమకు అండగా నిలిచి, బిడ్డకు చికిత్స చేయించిన మంత్రికి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. చిన్నారికి భవిష్యత్తులో విద్యకు సంబంధించిన పూర్తి బాధ్యతలను తానే తీసుకుంటానని మంత్రి ఆ కుటుంబానికి హామీ ఇచ్చారు. ఆర్థిక ఇబ్బందుల కారణంగా చిన్నారి భవిష్యత్తుకు ఎలాంటి ఆటంకం కలగకుండా అండగా ఉంటానని భరోసా ఇచ్చారు.

మరో బాలిక మనస్విని ఉన్నత విద్యకు హామీ

తల్లిదండ్రులను కోల్పోయి ఇబ్బందిపడుతున్న నిరుపేద బాలికకు తాను అండగా ఉంటానని, ఉన్నత చదువులకు అయ్యే ఖర్చునంతా భరిస్తానని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి మరోసారి తన మంచి మనసు చాటుకున్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లా, కట్టంగూర్ మండలం, చండూర్ గ్రామానికి చెందిన రాజగోపాల మనస్విని అనే బాలికకు తల్లితండ్రులు ఇద్దరూ లేరు. ప్రస్తుతం ఆమె పెద్దమ్మ వద్ద ఉంటూ చదువుకుం టోంది.శనివారం హైదరాబాద్‌లో మంత్రిని కలిసిన సదరు బాలిక, కుటుంబ సభ్యులు అమ్మాయి ఎదుర్కొంటున్న ఇబ్బందు లను విన్నవించారు. వెంకట్‌రెడ్డి బాలికతో మాట్లాడి, ఆమె యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు. 'ప్రస్తుతం ఏం చదువుతున్నావు? భవిష్యత్తులో ఏం కావాలని అకుంటున్నావు?' అని మంత్రి ప్రశ్నించగా...తాను ప్రస్తుతం 10వ తరగతి చదువుతున్నానని, భవిష్యత్తులో బాగా చదువుకొని 'డాక్టర్' కావాలనేది తన లక్ష్యమని మనస్విని తెలిపింది.ఆ బాలిక లక్ష్యాన్ని, పట్టుదలను మెచ్చుకున్న మంత్రి.. 'ప్రతీక్ ఫౌండేషన్' ద్వారా ఆమె ఉన్నత విద్యకు కావాల్సిన పూర్తి సహాయాన్ని అందజేస్తామని హామీ ఇచ్చారు. బాలిక భవిష్యత్తుకి అన్ని విధాలా అండగా ఉంటానని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి పేర్కొన్నారు

'సర్'పై కాంగ్రెస్ ఆరోపణలను తిప్పికొట్టండి

హైదరాబాద్,(సామాన్యుడిర అస్త్రం)

సర్' ప్రక్రియపై కాంగ్రెస్ చేస్తున్న ఆరోపణలను తిప్పికొట్టాలని నేతలకు బీజేపీ తెలంగాణ అధ్యక్షుడు రాంచందర్ రావు పిలుపునిచ్చారు. ఈరోజు(శనివారం) నగరంలోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో పార్టీ నేతలు, ఆల్ సెల్స్ కన్వీనర్లు, అధికార ప్రతినిధులు, మీడియా ప్యానలిస్టులతో ఆయన సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఎస్ఐఆర్‌పై కాంగ్రెస్ చేస్తున్న అసత్య ఆరోపణలను క్షేత్రస్థాయిలో తిప్పికొట్టాలన్నారు. సుప్రీంకోర్టు మార్గదర్శకాలకు అనుగుణంగా ఎన్నికల సంఘం ఓటర్ల జాబితాను పారదర్శకంగా రూపొందించిందని వెల్లడించారు.బోగస్ ఓట్ల తొలగింపు ప్రక్రియపై కాంగ్రెస్ చేస్తున్న ఆరోపణలను బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఖండించారు. వరుస ఎన్నికల ఓటములతో కాంగ్రెస్ నేతలు రాజ్యాంగ సంస్థలపై బురదజల్లుతున్నారని విమర్శించారు. కాంగ్రెస్ 'ఓట్ చోరీ' ప్రచారాన్ని ఎండగట్టాలని పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. స్వచ్ఛమైన ఓటర్ల జాబితా



వల్ల ప్రజాస్వామ్యానికి చేకూరే ప్రయోజనాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని నేతలకు రాంచందర్ రావు పిలుపునిచ్చారు.

రాహుల్ గాంధీవి పచ్చి అబద్ధాలు



రాష్ట్రపతి ఆధారాలు చూపించమంటే పారిపోయావ్
ఆమె 'ఓట్ చోరీ'ని ఒప్పుకున్నారనడం సిగ్గుచేటు
రేవంత్‌రెడ్డి, రాహుల్ గాంధీ..దమ్ముంటే డిలీట్ ఓట్లను చూపించండి
బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్‌రావు

హైదరాబాద్,(సామాన్యుడిర అస్త్రం)

కాంగ్రెస్ ప్రతినిధి బృందం రాష్ట్రపతిని కలిసిన తర్వాత, బయటకు వచ్చిన రాహుల్ గాంధీ మీడియా ముందు పచ్చి అబద్ధాలు మాట్లాడుతూ.. ఇంకో కొత్త నాటకానికి తెరలేపారని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్ రాం చందర్‌రావు(తెలిపారు. తాము చెప్పిన ఆరోపణలకు రాష్ట్రపతి ఆధారాలు అడిగారని స్వ యంగా రాహుల్ గాంధీయే చెప్పారని, తీరా చూస్తే వాళ్ల దగ్గర సమర్పించడానికి ఎలాం టి ఆధారాలూ లేవన్నారు.చేతిలో ఒక్క ఆధారం కూడా లేకపోయినా, చివరకు దేశ అత్యున్నత రాజ్యాంగ పదవిలో ఉన్న రాష్ట్రపతియే ఓటు చోరీని ఒప్పుకున్నారంటూ సి గ్గులేకుండా ప్రచారం మొదలుపెట్టారని ఫైరయ్యారు. తెలంగాణలో ఇటీవల పూర్తయిన ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియపై కాంగ్రెస్ చేస్తున్న అసత్య ఆరోపణలను క్షేత్రస్థాయిలో బలంగా తిప్పికొట్టాలని పార్టీ నాయకులకు ఆయన పిలుపునిచ్చారు.శనివారం హైదరాబాద్‌లో ని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో ఆల్ సెల్స్ కన్వీనర్లు, ముఖ్య నాయకులు, రాష్ట్ర అధికార ప్రతినిధులు, మీడియా ప్యానలిస్టులతో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కేంద్ర ఎన్నికల సంఘం సుప్రీంకోర్టు మార్గదర్శకాలకు అనుగుణంగా బోగస్ ఓట్లను తొలగించి పారదర్శకంగా జాబితాను రూ పొందిస్తే, వరుస ఎన్నికల ఓటములతో భ యపడిన రాహుల్ గాంధీ, రేవంత్‌రెడ్డి రాజ్యాంగ సంస్థలపై బురదజల్లుతున్నారని మండిపడ్డారు.కాంగ్రెస్ చేస్తున్న ఓట్ చోరీ నాటకాలను ఎండగడుతూ, స్వచ్ఛమైన ఓట ర్ల జాబితా వల్ల ప్రజాస్వామ్యానికి చేకూరే ప్రయోజనాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. దేశవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ పచ్చి అబద్ధాలను సృష్టించి ప్రజలను తప్పుదోవ పట్టించే కుట్ర చేస్తోందన్నారు. అధికార యంత్రాంగంతో పాటు కాంగ్రెస్, బీఆర్ఎస్ సహా అన్ని పార్టీల బీఎల్ఏలు స్వయంగా సంతకాలు పెట్టి, కళ్లారా చూసి పర్యవేక్షించిన ఇంతటి పారదర్శక ప్రక్రియను కూడా,కేవలం రాజకీయ లబ్ధి కోసం, ఓటమి భయంతో కాంగ్రె స్ కావాలని తప్పుడు కథనాలతో ప్రశ్నించడం వారి దిగజారుడుతనానికి నిదర్శనమ న్నారు. గతంలో ఎన్నికల కమిషనర్లను రాజకీయ బానిసలుగా మార్చి పదవులిచ్చిన ఘ న చరిత్ర కాంగ్రెస్‌ది కాదా? అని ప్రశ్నించారు. దేశవ్యాప్తంగా 95 కోట్ల మంది ఓట ర్లలో ఫారం-7 ద్వారా తొలగించినవి కేవలం 29 లక్షల ఓట్లు మాత్రమేనని అన్నారు. ఇవన్నీ వెరిఫికేషన్ అయి మళ్లీ కొన్ని యాడ్ అవుతాయన్నారు.

హైదరాబాద్ హైస్పీడ్ రైల్.. భూసేకరణపై కేంద్రం కీలక ప్రకటన

భూసేకరణకు రాష్ట్రాలకు ఎలాంటి ఆదేశాలు ఇవ్వలేదని వెల్లడి
ప్రస్తుతం జరుగుతున్న భూసేకరణ చట్టవిరుద్ధమని స్పష్టీకరణ
కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్‌తో కిషన్ రెడ్డి భేటీ అనంతరం ప్రకటన
ప్రస్తుతం కేవలం అలైన్‌మెంట్ అధ్యయనాలు మాత్రమే జరుగుతున్నాయని వెల్లడి

హైదరాబాద్,(సామాన్యుడిర అస్త్రం)

హైదరాబాద్ కేంద్రంగా నిర్మించ తలపెట్టిన మూడు హైస్పీడ్ రైల్ కారిడార్ల విషయంలో కేంద్ర ప్రభుత్వం కీలక ప్రకటన చేసింది. ఈ ప్రాజెక్టులకు సంబంధించి ప్రస్తుతం అలైన్‌మెంట్ అధ్యయనాలు మాత్రమే జరుగుతున్నాయని, భూసేకరణ కోసం రాష్ట్ర ప్రభుత్వాలకు ఎటువంటి ప్రతిపాదనలు పంపలేదని స్పష్టం చేసింది. ఈ దశలో హైస్పీడ్ రైల్ పేరుతో ఎవరైనా భూసేకరణకు పాల్పడితే అది చట్టవిరుద్ధం అవుతుందని స్పష్టం చేసింది.కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి శనివారం ఢిల్లీలో కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్‌తో సమావేశమయ్యారు. ఈ భేటీలో హైదరాబాద్-చెన్నై, హైదరాబాద్-బెంగళూరు, హైదరాబాద్-పుణె హైస్పీడ్ రైల్ కారిడార్ల పురోగతిపై చర్చించారు. సమావేశం అనంతరం ఈ వివరాలను కిషన్ రెడ్డి 'ఎక్స్' (ట్విట్టర్) వేదికగా పంచుకున్నారు."రైల్వే మంత్రి స్పష్టం చేసిన దాని ప్రకారం.. సంబంధిత రాష్ట్ర ప్రభుత్వాలకు ఎటువంటి భూసేకరణ అభ్యర్థనలు పంపలేదు. ఈ దశలో హైస్పీడ్ రైల్ పేరుతో జరుగుతున్న ఏ భూసేకరణ అయినా చట్టవిరుద్ధం" అని కిషన్ రెడ్డి తన పోస్ట్‌లో పేర్కొన్నారు. ప్రాజెక్టుల అలైన్‌మెంట్ ఖరారైన తర్వాతే ఆ వివరాలను రాష్ట్ర ప్రభుత్వాలతో, రైతులతో పంచుకోవడం జరుగుతుందని మంత్రి హామీ ఇచ్చారని తెలిపారు.తెలంగాణ ప్రభుత్వం ఇప్పటికే హైదరాబాద్ శివారు ప్రాంతాల్లో రైల్ కారిడార్లతో పాటు ఇతర ప్రాజెక్టుల కోసం భూసేకరణ ప్రయత్నాలు చేస్తున్నట్లు వార్తలు వస్తున్న నేపథ్యంలో కేంద్రం చేసిన ఈ ప్రకటన ప్రాధాన్యత సంతరించుకుంది. ప్రభుత్వ భూసేకరణ ప్రయత్నాలను కొందరు రైతులు వ్యతిరేకిస్తున్న తరుణంలో ఈ స్పష్టత రావడం గమనార్హం.మరోవైపు కిషన్ రెడ్డితో జరిగిన సమావేశంపై దక్షిణ మధ్య రైల్వే కూడా స్పందించింది. హైదరాబాద్‌ను మూడు ప్రధాన నగరాలతో అనుసంధానించే హైస్పీడ్ రైల్ కనెక్టివిటీకి సంబంధించిన ప్రతిపాదిత అలైన్‌మెంట్‌పై ఇరువురు మంత్రుల మధ్య ఉన్నత స్థాయి చర్చలు జరిగాయని సోషల్ మీడియాలో పేర్కొంది.ఇదిలా ఉండగా, భారతీయ రైల్వేలు 2026-27 ఆర్థిక సంవత్సరానికి గాను జూలై వరకు బడ్జెట్ కేటాయింపుల్లో రూ. 1.14 లక్షల కోట్లకు పైగా మూలధన వ్యయం చేసినట్లు ప్రభుత్వం గతంలో వెల్లడించింది.

డ్రైవర్ శివ త్యాగం చిరస్మరణీయం: లోకేశ్ నివాళి

గుండెపోటుతో స్టీరింగ్‌పైనే కుప్పకూలిన ఆర్టీసీ డ్రైవర్
ప్రాణాలు పోయేముందు బస్సును ఆపి 40 మందిని కాపాడిన వైనం
డ్రైవర్ శివకు సెల్యూట్ అంటూ నివాళు లర్పించిన లోకేశ్
మృతుడి కుటుంబాన్ని అన్ని విధాలా ఆదుకుంటామని ప్రభుత్వ హామీ



అమరావతి(సామాన్యుడిర అస్త్రం)

కాకినాడ జిల్లాలో ఓ ఆర్టీసీ డ్రైవర్ తన ప్రాణాలను పణంగా పెట్టి 40 మంది ప్రయాణికులను సురక్షితంగా కాపాడారు. తీవ్రమైన గుండెపోటు వస్తున్నప్పటికీ, అత్యంత సమయస్ఫూర్తితో బస్సును రోడ్డు పక్కన నిలిపి, స్టీరింగ్‌పైనే తుదిశ్వాస విడిచారు. కర్తవ్య నిర్వహణలో ఆయన చూపిన సాహసం అందరినీ కలిచివేసింది.కాకినాడ ఆర్టీసీ డిపోలో దినసరి వేతన డ్రైవర్‌గా పనిచేస్తున్న జట్ల శివ (శంఖవరం మండలం, కత్తిపూడి గ్రామం), కాకినాడ నుంచి 40 మంది ప్రయాణికులతో విశాఖపట్నం వెళ్తున్నారు. తుని సమీపంలోకి రాగానే ఆయనకు ఛాతీలో తీవ్రమైన నొప్పి మొదలైంది. ఆ సమయంలో గంటకు 60 కిలోమీటర్ల వేగంతో వెళ్తున్న బస్సును చాకచక్యంగా అదుపు చేసి, రోడ్డు పక్కన సురక్షితంగా నిలిపారు. అనంతరం స్టీరింగ్‌పైనే కుప్పకూలి మరణించారు. ప్రయాణికులు వెంటనే స్పందించి ఈ విషయాన్ని అధికారులకు తెలియజేశారు.ఈ ఘటనపై రాష్ట్ర మంత్రి నారా లోకేశ్ 'ఎక్స్' వేదికగా స్పందించారు. డ్రైవర్ శివ సాహసాన్ని కొనియాడుతూ ఆయనకు సెల్యూట్ చేశారు. "40 మంది ప్రాణాలను కాపాడిన ఆపద్బాంధవుడు శివ. తన ప్రాణాపాయ స్థితిలోనూ ప్రయాణికుల క్షేమమే పరమావధిగా బస్సును నిలిపిన ఆయన త్యాగం చిరస్మరణీయం" అని లోకేశ్ పేర్కొన్నారు. శివ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేసిన ఆయన, ప్రభుత్వం ఆ కుటుంబాన్ని అన్ని విధాలా ఆదుకుంటుందని భరోసా ఇచ్చారు.

వేలంలో ప్రధాని మోదీ జ్ఞాపికలు.. జాబితాలో ఏపీకి చెందిన 18 బహుమతులు



వేలం ద్వారా వచ్చిన నిధులను 'నమామి గంగే' కార్యక్రమానికి వినియోగం
వేలం జాబితాలో కొండపల్లి బొమ్మ, కలంకారీ వస్త్రం వంటివి
అందుబాటులో కాకతీయ కళాతోరణం వంటి ఖరీదైన జ్ఞాపికలు
అక్టోబరు 31 వరకు ఆన్‌లైన్‌లో బిడ్లు దాఖలు చేసే అవకాశం

అమరావతి,(సామాన్యుడిర అస్త్రం)

ప్రధాని నరేంద్ర మోదీ వివిధ పర్యటనల సందర్భంగా అందుకున్న బహుమతులు, జ్ఞాపికలను కేంద్ర ప్రభుత్వం మరోసారి వేలానికి ఉంచింది. ఈసారి వేలంలో ఏపీకి చెందిన 18 ప్రత్యేక బహుమతులు కూడా ఉండటం విశేషం. ఈ వేలం ద్వారా సమీకరించిన నిధులను గంగానది ప్రక్షాళన కోసం చేపట్టిన ప్రతిష్ఠాత్మక 'నమామి గంగే' కార్యక్రమానికి విరాళంగా ఇవ్వనున్నారు. కేంద్ర సాంస్కృతిక మంత్రిత్వ శాఖ ఈ ఈ-వేలం ప్రక్రియను నిర్వహిస్తోంది.ప్రధాని మోదీ తన ఏపీ పర్యటనల సమయంలో పలువురు ప్రముఖులు, సంస్థల నుంచి ఎన్నో కానుకలు స్వీకరించారు. వాటిలో 18 బహుమతులను ప్రస్తుతం వేలంలో ఉంచారు. వీటిలో ప్రధాని ఫొటోతో రూపొందించిన ప్రత్యేకమైన కలంకారీ వస్త్రం, శ్రీశైలంలోని శివాజీ స్ఫూర్తి కేంద్రం అందించిన జ్ఞాపిక, గ్రామీణ జీవనశైలిని ప్రతిబింబించే కళాఖండం, తెలుగు సంస్కృతికి ప్రతీకగా నిలిచే కొండపల్లి ఎద్దులబండి బొమ్మ వంటివి ఉన్నాయి. ఈ బహుమతులను దక్కించుకోవాలనుకునే వారు ఆన్‌లైన్‌లో బిడ్లు దాఖలు చేయవచ్చు.ఇది పీఎం మెమెంటోస్ 8వ విడత వేలం కాగా, ప్రజల నుంచి వస్తున్న స్పందన దృష్ట్యా గడువును అక్టోబరు 31 వరకు పొడిగించారు. ఈ వేలంలో దేశవిదేశాల నుంచి అందిన సుమారు 30 రకాల జ్ఞాపికలు ఉన్నాయి. వీటిలో కొన్నింటికి భారీ ధర పలుకుతోంది. తెలంగాణకు చెందిన కాకతీయ కళాతోరణం వెండి నమూనా ప్రాథమిక ధరను రూ.10 లక్షలుగా నిర్ణయించారు. అలాగే, జగన్నాథ పరివార రథం ప్రతిమ బేస్ ప్రైస్ రూ.21 లక్షలు కాగా, కర్ణాటకకు చెందిన శ్రీరాముడి వెండి విగ్రహానికి రూ.13.50 లక్షల ప్రాథమిక ధర ఉంది. వీటితో పాటు వివిధ ఆలయాలు, చారిత్రక ప్రదేశాల నమూనాలు, సంప్రదాయ చేతివృత్తుల కళారూపాలు, చిత్రాలు, పెయింటింగులు, విగ్రహాలు, శాలువాలు వంటి ఎన్నో అమూల్యమైన వస్తువులు ఈ వేలంలో అందుబాటులో ఉన్నాయి. ఆసక్తి ఉన్నవారు ప్రభుత్వ అధికారిక వెబ్‌సైట్ జూఎఎవఎవత్‌శీం.స్రశీజు.అఅ ద్వారా తమకు నచ్చిన వస్తువుపై బిడ్ వేసి దక్కించుకోవచ్చని సాంస్కృతిక శాఖ అధికారులు తెలిపారు.

ల్యాండ్ పూలింగ్ జరుగుతున్న గ్రామాల్లో స్థానిక ఎన్నికలను పెండింగ్ లో పెడుతున్నాం: నారాయణ


అమరావతి నిర్మాణ పనుల్లో వేగం పెంచాలని నారాయణ ఆదేశాలు
అక్టోబర్ 2028 నాటికి రాజధాని పూర్తి చేయడమే లక్ష్యమని వెల్లడి
ఐకానిక్ టవర్ల పనులను పరిశీలించిన మంత్రి నారాయణ



అమరావతి,(సామాన్యుడిర అస్త్రం)

ఏపీ రాజధాని అమరావతి నిర్మాణ పనులు వేగంగా కొనసాగుతున్నాయని, ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాల మేరకు 2028 అక్టోబరు నాటికి పూర్తి చేయడమే లక్ష్యమని రాష్ట్ర మంత్రి నారాయణ స్పష్టం చేశారు. ఈరోజు ఆయన రాజధాని ప్రాంతంలో పర్యటించి, ఐకానిక్ టవర్ల నిర్మాణ పనులను పరిశీలించారు. అనంతరం సీఆర్‌డీఏ, ఏడీసీఎల్ అధికారులు, కాంట్రాక్టు సంస్థల ప్రతినిధులతో సమావేశమై పనుల పురోగతిపై సమీక్షించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... గత నెలలో వర్షాల కారణంగా పనులకు కొంత ఆటంకం కలిగిందని, ఇప్పుడు పనులు తిరిగి వేగం పుంజుకున్నాయని తెలిపారు. ఐకానిక్ టవర్ల నిర్మాణంలో మొదటి డయాగ్రిడ్ పూర్తయిందని, ప్రతి రెండు నెలలకు 6 అంతస్తుల నిర్మాణం పూర్తయ్యేలా లక్ష్యం నిర్దేశించామని వివరించారు. ఐకానిక్ అసెంబ్లీ, హైకోర్టు ఫౌండేషన్ పనులు కూడా దాదాపుగా పూర్తయ్యాయని చెప్పారు. అధికారులు, ప్రజాప్రతినిధుల నివాస భవనాలు తుది దశకు చేరుకున్నాయని, నవంబర్ 11 తర్వాత వాటి ప్రారంభోత్సవాలు ప్రారంభిస్తామని వెల్లడించారు. ల్యాండ్ పూలింగ్ జరుగుతున్న గ్రామాల్లో ప్రస్తుతానికి స్థానిక ఎన్నికలను పెండింగ్ లో పెడుతున్నామని తెలిపారు.రాజధాని నిర్మాణంపై కొందరు అవాకులు చవాకులు పేలుతున్నారని నారాయణ మండిపడ్డారు. విమర్శలు చేసేవారు అమరావతికి వచ్చి ఇక్కడ జరుగుతున్న అభివృద్ధిని చూస్తే వాస్తవాలు తెలుస్తాయని అన్నారు. ప్రస్తుతం రాజధాని నిర్మాణ పనుల్లో 35 వేల మంది కార్మికులు పనిచేస్తున్నారని తెలిపారు. పనులను వేగవంతం చేసేందుకు ప్రతి నిర్మాణ సంస్థకు స్పష్టమైన టార్గెట్లు విధించామని పేర్కొన్నారు.ఇంటర్నేషనల్ స్పోర్ట్స్ సిటీ కోసం ల్యాండ్ పూలింగ్ చాలా వరకు పూర్తయిందని, డిసెంబర్ నాటికి రోడ్ నెట్‌వర్క్‌కు సంబంధించి సింగపూర్ మాస్టర్ ప్లాన్ సిద్ధమవుతుందని వెల్లడించారు.

పాకాల బీచ్ ఘటనపై మంత్రి లోకేశ్ దిగ్భ్రాంతి.. కుటుంబాలకు అండగా ఉంటామని హామీ



ప్రకాశం జిల్లా పాకాల బీచ్‌లో పలువురు యువకులు గల్లంతై మృతి
సముద్ర స్నానానికి వెళ్లిన యువకులను బలిగొన్న అలలు
ఘటనపై తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన మంత్రి నారా లోకేశ్
బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా
గల్లంతైన వారి కోసం సహాయక చర్యలు ముమ్మరం చేయాలని ఆదేశం

అమరావతి(సామాన్యుడిర అస్త్రం)

ప్రకాశం జిల్లాలోని సింగరాయకొండ మండలం పాకాల బీచ్‌లో చోటుచేసుకున్న ఘోర ప్రమాదంపై రాష్ట్ర విద్యా, ఐటీ శాఖ మంత్రి నారా లోకేశ్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. సముద్ర స్నానానికి దిగి పలువురు యువకులు మృతిచెందడం తనను తీవ్రంగా కలచివేసిందని ఆవేదన చెందారు. ఎంతో భవిష్యత్తు ఉన్న యువకులు ఇలా ప్రాణాలు కోల్పోవడం అత్యంత బాధాకరమని అన్నారు.ఈ దురదృష్టకర ఘటనపై స్పందించిన మంత్రి లోకేశ్, గల్లంతైన వారి ఆచూకీ కోసం అవసరమైన అన్ని సహాయక చర్యలు చేపట్టాలని అధికారులను తక్షణమే ఆదేశించినట్లు తెలిపారు. బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా నిలుస్తుందని భరోసా ఇచ్చారు. ఈ కష్టకాలంలో ప్రభుత్వం వారిని ఆదుకుంటుందని హామీ ఇచ్చారు.ప్రస్తుతం పాకాల బీచ్ వద్ద అధికారులు, స్థానిక మత్స్యకారుల సహకారంతో గల్లంతైన మిగతా వారి కోసం గాలింపు చర్యలు కొనసాగుతున్నాయి. ఈ ఘటనతో పాకాల తీరంలో, మృతుల గ్రామాల్లో తీవ్ర విషాద ఛాయలు అలముకున్నాయి.

తెలుగు యువకుడిపై దాష్టీకం.. అమెరికాలో పల్నాడు వ్యక్తికి 50 నెలల జైలు శిక్ష



తెలుగు యువకుడిపై హింస, బలవంతపు శ్రమ కేసులో కోర్టు తీర్పు
మరో ఇద్దరు నిందితులకు కూడా జైలు శిక్ష
ప్రభుత్వ సంక్షేమ నిధులను మోసగించినట్లు కూడా విచారణలో నిర్ధారణ
పల్నాడు జిల్లా యువకుడిని చదువు పేరుతో తీసుకెళ్లి దారుణాలు
దోషి వైసీపీ మాజీ ఎంపీటీసీ సభ్యురాలు పుష్పారెడ్డి కుమారుడు

అమరావతి(సామాన్యుడిర అస్త్రం)

ఆంధ్రప్రదేశ్ యువకుడిని అమెరికాకు తీసుకెళ్లి, బలవంతంగా చాకిరీ చేయించుకోవడంతో పాటు తీవ్రంగా హింసించిన కేసులో వైసీపీ నేత కుమారుడు సత్తారు వెంకటేశ్‌రెడ్డికి అక్కడి న్యాయస్థానం 50 నెలల జైలు శిక్ష విధించింది. ఈ కేసులో సహ నిందితులుగా ఉన్న మరో ఇద్దరికీ జైలు శిక్షలు పడ్డాయి.పల్నాడు జిల్లా వినుకొండ మండలం చీకటీగలపాలెం గ్రామానికి చెందిన మార్తల పుల్లారెడ్డి అనే యువకుడిని, అదే గ్రామానికి చెందిన వైసీపీ మాజీ ఎంపీటీసీ సభ్యురాలు సత్తారు పుష్పారెడ్డి కుమారుడు వెంకటేశ్‌రెడ్డి (38) 2022లో అమెరికాకు తీసుకెళ్లారు. ఇంటర్ చదివిన పుల్లారెడ్డికి ఉన్నత చదువులు చెప్పించి, ఉద్యోగం ఇప్పిస్తానని నమ్మబలికారు. అమెరికాలోని మిస్సోరి రాష్ట్రంలో వెంకటేశ్‌రెడ్డి ఇంట్లో బాధితుడు ఇంటి పనులతో పాటు ఆయన కంపెనీలో కూడా పనిచేసేవాడు.ఈ క్రమంలో అతడిపై తీవ్రమైన హింస జరిగింది. ఇమిగ్రేషన్ పత్రాలు లాక్కోవడం, తిండి పెట్టకుండా మాడ్చడం, నిద్రపోనివ్వకపోవడం, ఆయుధాలతో దాడి చేయడం వంటి కిరాతకాలకు పాల్పడినట్లు అమెరికా ప్రాసిక్యూటర్లు కోర్టుకు తెలిపారు. 2023 నవంబర్‌లో పోలీసులు జరిపిన తనిఖీల్లో ఈ దారుణం వెలుగులోకి వచ్చింది. అప్పటికే బాధితుడి శరీరంలో అనేక ఎముకలు విరిగి, తీవ్రంగా బరువు తగ్గి ఆసుపత్రి పాలయ్యారు.ఈ కేసును విచారించిన యూఎస్ డిస్ట్రిక్ట్ జడ్జి జూన్ ఎ.రాస్, అక్టోబర్ 8న వెంకటేశ్‌రెడ్డికి 50 నెలల ఫెడరల్ జైలు శిక్ష విధిస్తూ తీర్పు చెప్పారు. ఇప్పటికే స్టేట్ కోర్టులో దాడి కేసులో పడిన ఐదేళ్ల శిక్షతో కలిపి ఈ శిక్ష కొనసాగుతుంది. ఈ కేసులో సహ నిందితులైన నిఖిల్ పెన్మత్సకు 37 నెలలు, శ్రవణ్ పెనుమెచ్చకు 30 నెలల జైలు శిక్ష విధించారు.అమెరికా సైన్యంలో మాజీ ఉద్యోగి అయిన వెంకటేశ్‌రెడ్డి, తన వైకల్యాన్ని అతిగా చూపించి ప్రభుత్వ సంక్షేమ విభాగం నుంచి అదనంగా 83,776 డాలర్లు (సుమారు రూ.81 లక్షలు) పొందినట్లు కూడా దర్యాప్తులో తేలింది. ఈ మోసానికి గాను హోమ్‌ల్యాండ్ సెక్యూరిటీ, వెటరన్స్ అఫైర్స్ విభాగాలకు నష్టపరిహారం చెల్లించాలని కోర్టు ఆదేశించింది.

ఆఫ్రికా చెల్లింపుల వ్యవస్థలో యూపీఐ.. భారత్‌తో జింబాబ్వే చర్చలు



ఆఫ్రికా చెల్లింపుల వ్యవస్థను మార్చేందుకు జింబాబ్వే ప్రయత్నాలు
భారత యూపీఐ టెక్నాలజీ కోసం ఎన్‌పీసీఐతో చర్చలు
తక్కువ ఖర్చుతో వేగవంతమైన లావాదేవీలే ప్రధాన లక్ష్యం
అక్టోబర్ 31 నాటికి ఒప్పందం ఖరారయ్యే అవకాశం
ఇప్పటికే పలు ఆఫ్రికా దేశాలు యూపీఐపై ఆసక్తి

న్యూఢిల్లీ,(సామాన్యుడిర అస్త్రం)

భారత్ అభివృద్ధి చేసిన యూనిఫైడ్ పేమెంట్స్ ఇంటర్‌ఫేస్ (యూపీఐ) సాంకేతికత అంతర్జాతీయ స్థాయిలో విశేష ఆదరణ పొందుతోంది. తాజాగా ఆఫ్రికా దేశమైన జింబాబ్వే తమ దేశ చెల్లింపుల వ్యవస్థను సమూలంగా ప్రక్షాళన చేసేందుకు యూపీఐ సాంకేతికతను వినియోగించుకోవడంపై భారత్‌తో చర్చలు జరుపుతోంది. ఈ మేరకు నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎన్‌పీసీఐ) అంతర్జాతీయ విభాగమైన ఎన్‌పీసీఐ ఇంటర్నేషనల్ పేమెంట్స్ లిమిటెడ్ (ఎన్ఐపీఎల్)తో జింబాబ్వే సంప్రదింపులు జరుపుతున్నట్లు ఒక నివేదిక వెల్లడించింది.ఈ ఒప్పందం కార్యరూపం దాల్చితే, జింబాబ్వేలోని బ్యాంకులు, మొబైల్ మనీ ఆపరేటర్లు, ఫిన్‌టెక్ సంస్థలు ఒకే వేదికపైకి వచ్చి రియల్ టైమ్ చెల్లింపులు జరిపేందుకు వీలు కలుగుతుంది. దీనివల్ల లావాదేవీల వ్యయం గణనీయంగా తగ్గడమే కాకుండా, నగదు బదిలీల వేగం కూడా పెరుగుతుందని జింబాబ్వే రిజర్వ్ బ్యాంక్ గవర్నర్ జాన్ ముషయవాస్తు ఆశాభావం వ్యక్తం చేశారు. చిన్న మొత్తాల దేశీయ లావాదేవీలకు డెబిట్, క్రెడిట్ కార్డులకు ప్రత్యామ్నాయంగా ఇది నిలుస్తుందని ఆయన అభిప్రాయపడ్డారు. ఎన్ఐపీఎల్‌తో సాగుతున్న ఈ చర్చలు ఈ ఏడాది అక్టోబర్ 31 నాటికి ఒక కొలిక్కి వచ్చే అవకాశం ఉందని ఆయన పేర్కొన్నారు.ప్రస్తుతం జింబాబ్వేలో డిజిటల్ లావాదేవీల సంఖ్య గణనీయంగానే ఉంది. 2025 నాలుగో త్రైమాసికంలో దేశవ్యాప్తంగా 238 మిలియన్ల ఎలక్ట్రానిక్ లావాదేవీలు నమోదు కాగా, వాటిలో 87 శాతం మొబైల్ మనీ ద్వారానే జరిగాయి. అయినప్పటికీ, ఈ లావాదేవీలకయ్యే ఖర్చు అధికంగా ఉంటోంది. ముఖ్యంగా విదేశాల నుంచి పంపే నిధులపై భారీగా ఛార్జీలు వసూలు చేస్తున్నారు. ప్రపంచ బ్యాంకు అంచనాల ప్రకారం, 2025లో ఆఫ్రికా దేశాలకు 200 డాలర్లు పంపడానికి సగటున 8 శాతం ఖర్చు అవుతుండగా, ప్రపంచ సగటు 6.5 శాతంగా ఉంది. సుస్థిర అభివృద్ధి లక్ష్యాల ప్రకారం ఈ వ్యయం 3 శాతానికి మించకూడదు. యూపీఐ వంటి వ్యవస్థ అందుబాటులోకి వస్తే ఈ ఖర్చులు తగ్గి, మధ్యవర్తుల దోపిడీకి అడ్డుకట్ట పడనుంది.భారత యూపీఐ టెక్నాలజీ 2025 నాటికి ప్రపంచంలోని మొత్తం రియల్ టైమ్ లావాదేవీలలో 49 శాతం వాటాను కలిగి ఉండటం దాని సామర్థ్యానికి నిదర్శనం. జింబాబ్వేతో పాటు ఘనా, ఉగాండా, రువాండా, మొజాంబిక్ వంటి ఇతర ఆఫ్రికా దేశాలు కూడా యూపీఐ టెక్నాలజీపై ఆసక్తి కనబరుస్తున్నాయి. ఈ దేశాలు యూపీఐని స్వీకరిస్తే, మిగతా ఆఫ్రికా దేశాలకు ఇవే ప్రమాణాలుగా మారే అవకాశం ఉంది.

ఢిల్లీలో సీజేపీ నిరసనకారులను తరలిస్తున్న బస్సుపై రాళ్ల దాడి



దేశ రాజధానిలో 1000 మందికి పైగా ఆందోళనకారుల అరెస్ట్
సీజేపీ వ్యవస్థాపకుడు, యూట్యూబర్ ధ్రువ్ రాఠీ సహా పలువురి అదుపు
సీఈసీకి వ్యతిరేకంగా సీజేపీ తలపెట్టిన ఆందోళన
నిరసనకు అనుమతి లేదన్న పోలీసులు.. భారీగా బలగాల మోహరింపు

న్యూఢిల్లీ,(సామాన్యుడిర అస్త్రం)

చీఫ్ ఎలక్షన్ కమిషనర్ (సీఈసీ) జ్ఞానేశ్ కుమార్‌కు వ్యతిరేకంగా కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) తలపెట్టిన నిరసన కార్యక్రమం ఢిల్లీలో తీవ్ర ఉద్రిక్తతకు దారితీసింది. నిరసనలో పాల్గొనేందుకు వస్తున్న ఆందోళనకారులను పోలీసులు ఎక్కడికక్కడ అదుపులోకి తీసుకున్నారు. ఈ క్రమంలో అరెస్ట్ చేసిన నిరసనకారులను తరలిస్తున్న బస్సుపై జన్‌దేవాలన్ ప్రాంతంలో కొందరు రాళ్ల దాడికి పాల్పడటం కలకలం రేపింది.అధికారులు తెలిపిన వివరాల ప్రకారం, అదుపులోకి తీసుకున్న కొందరు కార్యకర్తలను పోలీసులు బస్సులో తరలిస్తుండగా ఈ ఘటన చోటుచేసుకుంది. ఈ సమయంలో కొందరు నిరసనకారులు పోలీసుల కస్టడీ నుంచి తప్పించుకోవడానికి ప్రయత్నించడమే కాకుండా, బస్సును ధ్వంసం చేసేందుకు కూడా యత్నించారు. అయితే, పోలీసులు వారిని వెంటనే నియంత్రించి, నిర్దేశిత ప్రాంతానికి తరలించారు. ఈ ఘటనతో జన్‌దేవాలన్ పరిసరాల్లో భద్రతను కట్టుదిట్టం చేసి, భారీగా ట్రాఫిక్ ఆంక్షలు విధించారు.సీజేపీ పిలుపు మేరకు జంతర్ మంతర్ వద్దకు చేరుకుంటున్న నిరసనకారులను పోలీసులు అడ్డుకున్నారు. ఈ క్రమంలో శనివారం దేశ రాజధాని వ్యాప్తంగా 1,000 మందికి పైగా ఆందోళనకారులను అదుపులోకి తీసుకున్నట్లు అధికారులు వెల్లడించారు.మరోవైపు, నిరసనకు ముందే సీజేపీ వ్యవస్థాపకుడు అభిజీత్ డిప్కే, అధికార ప్రతినిధులు సౌరవ్ దాస్, అశుతోష్ రాంకాలను ఇందిరాగాంధీ అంతర్జాతీయ విమానాశ్రయంలో పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ప్రముఖ సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్, యూట్యూబర్ ధ్రువ్ రాఠీని కూడా గురుగ్రామ్‌లోని ఆయన నివాసంలో అరెస్ట్ చేశారు.

అరెస్ట్‌ను ముందే ఊహించి... వీడియో విడుదల చేసిన అభిజీత్ దీప్కే

ఢిల్లీ విమానంలో కాక్రోచ్ జనతా పార్టీ చీఫ్ అభిజీత్ డిప్కే అరెస్ట్
జంతర్ మంతర్ నిరసనకు ముందే అదుపులోకి తీసుకున్న పోలీసులు
అరెస్ట్‌ను ఊహించి ముందుగానే వీడియో రికార్డ్ చేసిన దీప్కే
తన తర్వాత నిరసనకు ఎవరు నాయకత్వం వహిస్తారో ప్రకటించిన వైనం
ఇది నియంతృత్వమంటూ పోలీసుల చర్యపై దీప్కే ఆగ్రహం

న్యూఢిల్లీ,(సామాన్యుడిర అస్త్రం)



దేశ రాజధాని ఢిల్లీలో నేడు నాటకీయ పరిణామాలు చోటుచేసుకున్నాయి. 'కాక్రోచ్ జనతా పార్టీ' (సీజేపీ) వ్యవస్థాపకుడు అభిజీత్ దీప్కే సహా ముగ్గురు నేతలను, వారు ప్రయాణిస్తున్న విమానం ఢిల్లీలో ల్యాండ్ అయిన వెంటనే పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్‌కు వ్యతిరేకంగా జంతర్ మంతర్ వద్ద తలపెట్టిన నిరసనకు కొన్ని గంటల ముందే ఈ ఘటన జరిగింది.ముంబై నుంచి ఢిల్లీకి ఎయిర్ ఇండియా విమానంలో ప్రయాణించిన అభిజీత్ దీప్కే, పార్టీ నేతలు సౌరవ్ దాస్, అశుతోశ్ రంకాలను విమానం ల్యాండ్ అయిన కొద్దిసేపటికే మహిళా అధికారులతో కూడిన ఢిల్లీ పోలీసుల బృందం అదుపులోకి తీసుకుంది. ఈ సందర్భంగా విమానంలోనే దీప్కే పోలీసుల చర్యను తీవ్రంగా నిరసించారు. తాను అరెస్టుకు సిద్ధపడే వచ్చానని, ఎవరికీ భయపడబోనని పోలీసులకు సవాల్ విసిరారు. ఈ పరిణామాలను నియంతృత్వంగా అభివర్ణించిన ఆయన, ఎమర్జెన్సీ సమయంలో ఇందిరా గాంధీ కూడా ఇలా వ్యవహరించలేదని వ్యాఖ్యానించారు. ఈ ఘటనకు సంబంధించిన వీడియోలు ప్రస్తుతం సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతున్నాయి.జంతర్ మంతర్ వద్ద నిరసన తెలిపేందుకు అనుమతి లేనందున, ముందస్తు జాగ్రత్తగా వారిని అదుపులోకి తీసుకున్నట్లు పోలీసులు స్పష్టం చేశారు. ఓటర్ల జాబితా స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (సర్)లో అవకతవకలు జరిగాయని ఆరోపిస్తూ సీజేపీ ఈ నిరసనకు పిలుపునిచ్చింది. తమ నేతలు నిరసన ప్రదేశానికి చేరుకోకుండా అడ్డుకోవడానికే పోలీసులు ఈ నిర్బంధాలకు పాల్పడ్డారని సీజేపీ ఆరోపించింది.అయితే, తన అరెస్ట్‌ను ముందుగానే ఊహించిన అభిజీత్ దీప్కే నిన్న రాత్రే ఒక వీడియో సందేశాన్ని రికార్డ్ చేశారు. తమ లీడర్లు పోలీసుల అదుపులోకి వెళ్లిన వెంటనే సీజేపీ ఆ వీడియోను విడుదల చేసింది. "మీరు ఈ వీడియో చూస్తున్నారంటే నాతో పాటు సౌరవ్, అశుతోశ్ లను పోలీసులు అదుపులోకి తీసుకున్నారని అర్థం. మా గైర్హాజరీలో పార్టీ ఆర్గనైజేషన్ ఇన్‌చార్జ్ అజింక్య షిండే జంతర్ మంతర్ వద్ద నిరసన కార్యక్రమాలకు నాయకత్వం వహిస్తారు. కార్యకర్తలంతా ఆయనకు మద్దతుగా నిలవాలి" అని దీప్కే ఆ వీడియోలో తన మద్దతుదారులను కోరారు.ం

ఢిల్లీలో కాక్రోచ్ పార్టీ నిరసనలు.. రాష్ట్రాలకు కేంద్రం కీలక ఆదేశాలు!



ఢిల్లీకి నిరసనకారులు రాకుండా అడ్డుకోవాలని కేంద్రం ఆదేశాలు
ఢిల్లీ పోలీసులతో సమన్వయం చేసుకోవాలని రాష్ట్రాలకు సూచన
జంతర్‌మంతర్ నిరసనకు అనుమతి నిరాకరించినట్లు తెలిపిన హోం శాఖ
ఎస్ఐఆర్‌లో అక్రమాలపై సీజేపీ ఆందోళనకు పిలుపు
గత నిరసనల్లో ఆస్తులకు నష్టం జరిగిందని కేంద్రం ఆరోపణ

న్యూఢిల్లీ,(సామాన్యుడిర అస్త్రం)

ఢిల్లీ జంతర్‌మంతర్ వద్ద కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) తలపెట్టిన నిరసన నేపథ్యంలో కేంద్ర హోం శాఖ అప్రమత్తమైంది. దేశ రాజధానికి నిరసనకారులు చేరుకోకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని అన్ని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలను ఆదేశించింది. ఢిల్లీ పోలీసులతో సమన్వయం చేసుకుంటూ పరిస్థితిని పర్యవేక్షించాలని సూచించింది. అనుమతి లేకుండా ఢిల్లీలోకి ప్రవేశించే ప్రయత్నాలను అడ్డుకోవాలని స్పష్టం చేసింది.ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ సీజేపీ శనివారం జంతర్‌మంతర్ వద్ద నిరసనకు పిలుపునిచ్చింది. 'ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ' (ఎస్ఐఆర్)లో అక్రమాలు జరిగాయన్న ఆరోపణలతో ఈ ఆందోళన చేపట్టాలని నిర్ణయించింది.అయితే, ఈ నిరసనకు అనుమతి నిరాకరించినట్లు కేంద్ర హోం శాఖ తన లేఖలో పేర్కొంది. అయినప్పటికీ వివిధ రాష్ట్రాల నుంచి సీజేపీ మద్దతుదారులు ఢిల్లీకి చేరుకునే అవకాశం ఉందని నిఘా వర్గాలు హెచ్చరించినట్లు తెలిపింది.అన్ని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల పోలీసు ఉన్నతాధికారులకు కేంద్ర హోం శాఖ ఈ మేరకు లేఖ రాసింది. రాష్ట్రాల నిఘా విభాగాలు, సరిహద్దు అధికారులు, రవాణా విభాగాలు, ఢిల్లీ పోలీసుల మధ్య నిరంతరం సమాచార మార్పిడి జరగాలని సూచించింది. శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా చట్ట పరిధిలో తక్షణ నివారణ చర్యలు తీసుకోవాలని ఆదేశించింది.నిరసన పేరుతో గతంలో జరిగిన కార్యక్రమాల్లో సీజేపీ మద్దతుదారులు అధికారుల ఆదేశాలను ఉల్లంఘించినట్లు హోం శాఖ ఆరోపించింది. వివిధ రాష్ట్రాల నుంచి ఢిల్లీకి వచ్చిన ఆందోళనకారుల కారణంగా గతంలో ప్రజా జీవనానికి అంతరాయం కలిగిందని, ప్రభుత్వ, ప్రైవేటు ఆస్తులకు నష్టం వాటిల్లిందని లేఖలో పేర్కొంది. ఈసారి అలాంటి పరిస్థితులు తలెత్తకుండా చూడాలని స్పష్టం చేసింది.

సుప్రీంకోర్టు ఆదేశాల ప్రస్తావన

2018లో సుప్రీంకోర్టు ఇచ్చిన ఆదేశాలను కూడా కేంద్ర హోం శాఖ ప్రస్తావించింది. నిరసనల కోసం నిర్దేశించిన ప్రాంతాల్లో సభలు, సమావేశాల నిర్వహణకు సంబంధించిన నిబంధనలను కచ్చితంగా పాటించాలని తెలిపింది. శాంతిభద్రతల పరిరక్షణ, చట్టాల అమలు అధికారుల బాధ్యతని స్పష్టం చేసింది.మరోవైపు, నిరసన నేపథ్యంలో రైల్వే ప్రయాణికులకు ఇబ్బందులు ఎదురయ్యాయి. భద్రతా ఏర్పాట్ల కారణంగా పలు రైళ్లను రద్దు చేశారు. దీంతో శనివారం వివిధ ప్రాంతాలకు వెళ్లాల్సిన ప్రయాణికులు అసౌకర్యానికి గురయ్యారు. కొందరు చివరి నిమిషంలో తమ ప్రయాణ ప్రణాళికలను మార్చుకోవాల్సి వచ్చింది.


'ఓట్ల దొంగతనం'పై రాష్ట్రపతి ఆధారం అడిగారా?

రాష్ట్రపతితో భేటీపై రాహుల్ గాంధీ వ్యాఖ్యలపై ఎన్డీఏ ఆగ్రహం
రాష్ట్రపతితో సంభాషణను బయటపెట్టడంపై బీజేపీ తీవ్ర అభ్యంతరం
సాక్ష్యాలు లేకుండా ఆరోపణలు చేస్తున్నారని విపక్షాలపై విమర్శలు
సర్ ప్రక్రియపై 'ఇండియా' కూటమి ఆందోళన

న్యూఢిల్లీ,(సామాన్యుడిర అస్త్రం)

లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలపై 'జాతీయ ప్రజాస్వామ్య కూటమి' (ఎన్డీఏ) తీవ్రంగా స్పందించింది. రాష్ట్రపతి ద్రౌపది ముర్ముతో జరిగిన భేటీ వివరాలను రాహుల్ గాంధీ వెల్లడించిన తీరుపై ఎన్డీఏ నేతలు అభ్యంతరం వ్యక్తం చేశారు. రాహుల్ చేసిన వ్యాఖ్యల వాస్తవికతను వారు ప్రశ్నించారు.శుక్రవారం కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీ నేతృత్వంలోని 'ఇండియా' కూటమి ప్రతినిధి బృందం రాష్ట్రపతి ద్రౌపది ముర్ముతో భేటీ అయిన విషయం తెలిసిందే. ప్రధాన ఎన్నికల కమిషనర్ (సీఈసీ) జ్ఞానేశ్ కుమార్ నియామకంలో అవకతవకలు జరిగాయని, భారత ప్రజాస్వామ్యాన్ని బలహీనపరిచే ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆరోపిస్తూ వారు రాష్ట్రపతికి ఒక వినతిపత్రం సమర్పించారు.భేటీ అనంతరం రాహుల్ గాంధీ మాట్లాడుతూ.. 'ఓట్ల దొంగతనం' (ఓట్ చోరీ) ఆరోపణలకు సంబంధించి ఆధారాలు సమర్పించాలని రాష్ట్రపతి తమను కోరినట్లు తెలిపారు. ఈ వ్యాఖ్యలపై ఎన్డీఏ మండిపడింది.బీజేపీ ఎంపీ రాజీవ్ ప్రతాప్ రూడీ మాట్లాడుతూ, దేశ అత్యున్నత రాజ్యాంగ పదవిలో ఉన్న వ్యక్తితో జరిగిన సంభాషణ వివరాలను బహిరంగంగా వెల్లడించడం ఎంతవరకు సబబు? అని ప్రశ్నించారు. "రాష్ట్రపతితో ఏం చర్చించారో బయటపెట్టడం రాజ్యాంగ పదవి గౌరవానికి సంబంధించిన ఆందోళనలను రేకెత్తిస్తుంది. రాహుల్ గాంధీ చెబుతున్నవి అబద్ధం కూడా కావచ్చు. ప్రతిపక్ష నేతగా రాష్ట్రపతిని కలిసే హక్కు ఆయనకు ఉంది, కానీ ఆమె ఏం చెప్పారో వ్యాఖ్యానించే హక్కు లేదు" అని రూడీ అన్నారు.బిహార్ బీజేపీ అధ్యక్షుడు సంజయ్ సరోగి కూడా విపక్షాల ఆరోపణలను తప్పుబట్టారు. "రాష్ట్రపతిని కలవడం రాజ్యాంగ హక్కే, కానీ మీరు ఏమైనా సాక్ష్యాలు సమర్పించారా? ఎన్నికల జాబితాల ప్రత్యేక సవరణ (ూ×=) ప్రక్రియపై ఎలాంటి

కాఫీ తాగితే శరీరంలో ఐరన్ లోపిస్తుందా?



ఉదయం లేవగానే ఓ కప్పు కాఫీ.. చాలామందికి ఇది రోజును మొదలుపెట్టే చిన్న అలవాటు. అయితే అదే కాఫీని అల్పాహారంతో పాటు తీసుకుంటే మాత్రం శరీరానికి అందాల్సిన ఐరన్ తగ్గే అవకాశం ఉందని ఆస్టర్ వైట్‌ఫీల్డ్ ఆసుపత్రిలో చీఫ్ డైటీషియన్ వీణా ఎన్‌డీటీవీతో తెలిపారు. ముఖ్యంగా మొక్కల ఆధారిత ఆహారం నుంచి ఐరన్ పొందేవారు ఈ విషయంలో కాస్త జాగ్రత్తగా ఉండాలని హెచ్చరిస్తున్నారు.

ఐరన్ శోషణపై ప్రభావం

కాఫీలో పాలీఫినాల్స్ ఉంటాయి. ముఖ్యంగా క్లోరోజెనిక్ యాసిడ్స్ వంటి సమ్మేళనాలు మొక్కల ఆహారంలో ఉండే నాన్-హీమ్ ఐరన్ శోషణను తగ్గించగలవు. దీంతో పప్పులు, బీన్స్, కూరగాయలు, నట్స్, ఐరన్ కలిపిన ఆహారం నుంచి శరీరానికి అందే ఐరన్ పరిమాణం తగ్గొచ్చు.

భోజనం తర్వాత కాఫీతోనూ సమస్య

ఐరన్ ఎక్కువగా ఉండే భోజనం తిన్న వెంటనే కాఫీ తాగినా ఈ ప్రభావం కనిపించొచ్చు. ఐరన్ సప్లిమెంట్లు తీసుకునేవారు కూడా కాఫీతో కలిపి మాత్రలు వేసుకోకపోవడం మంచిది. అయితే కాఫీ తాగిన ప్రతిసారీ ఐరన్ లోపం వస్తుందని భావించాల్సిన అవసరం లేదు.

ఎవరు ఎక్కువ జాగ్రత్తగా ఉండాలి?

ఇప్పటికే ఐరన్ లోపం ఉన్నవారు, ఐరన్ అవసరం ఎక్కువగా ఉన్నవారు అప్రమత్తంగా ఉండాలి. ఆహారంలో ఎక్కువ భాగం మొక్కల ఆధారిత ఐరన్‌పై ఆధారపడేవారూ కాఫీ సమయాన్ని గమనించాలి.

'విటమిన్-సి'తో మేలు

ఐరన్ ఉన్న ఆహారంతో విటమిన్-సి తీసుకోవడం శోషణకు సహాయపడుతుంది. ఉసిరి, జామ, టమాటా, క్యాప్సికమ్, సిట్రస్ పండ్లను భోజనంలో చేర్చుకోవచ్చు. మరోవైపు టీ, కాఫీలోని కొన్ని సమ్మేళనాలు, కాల్షియం ఐరన్ శోషణకు అడ్డంకిగా మారొచ్చు.

లోపం ఉంటే కారణం తెలుసుకోవాలి

ఐరన్ లోపం లేదా రక్తహీనత నిర్ధారణ అయితే కాఫీ సమయం మార్చడం ఒక్కటే పరిష్కారం కాదు. ఆహార లోపం, శరీరంలో ఐరన్ శోషణ తగ్గడం, రక్తస్రావం వంటి కారణాలను గుర్తించాలి. మహిళల్లో అధిక నెలసరి రక్తస్రావం కూడా కారణం కావచ్చు. అవసరమైతే వైద్యుల సలహాతో చికిత్స తీసుకోవాలి.

కాఫీ మానేయాల్సిన పనిలేదు

ఆరోగ్యంగా ఉన్నవారు కాఫీని పూర్తిగా మానేయాల్సిన అవసరం లేదు. ఐరన్ సప్లిమెంట్‌తో కలిపి తాగకుండా ఉండటం, ఐరన్ అధికంగా ఉన్న భోజనం తర్వాత వెంటనే కాఫీ తీసుకోకుండా ఉండటం ఉపయోగకరం. ఐరన్ లోపం ఉన్నవారు ఈ విషయంలో మరింత జాగ్రత్త వహించాలి.

వ్యాయామం చేయకుండానే చెమట పడుతోందా?

చెమట పట్టడం సహజమే. ఎండలో ఉన్నప్పుడు, వ్యాయామం చేసినప్పుడు లేదా ఒత్తిడికి గురైనప్పుడు చెమట రావడం సాధారణం. కానీ ఎలాంటి కారణం లేకుండానే ఒక్కసారిగా విపరీతంగా చెమట పడితే మాత్రం కాస్త జాగ్రత్తగా ఉండాలి. ముఖ్యంగా ఛాతీలో అసౌకర్యం, ఆయాసం, వికారం, తల తిరగడం లేదా అకస్మాత్తుగా నీరసం వంటి లక్షణాలు కూడా ఉంటే దాన్ని తేలిగ్గా తీసుకోకూడదు.

గుండె సమస్యతో చెమట ఎందుకు పడుతుంది?

గుండెపై తీవ్ర ఒత్తిడి పడినప్పుడు శరీరం అత్యవసర పరిస్థితిలో ఉన్నట్లు స్పందిస్తుంది. గుండెపోటు సమయంలో సింపథెటిక్ నాడీ వ్యవస్థ చురుగ్గా పనిచేస్తుంది. దీంతో గుండె వేగం పెరగడం, రక్తపోటులో మార్పులు రావడం, చెమట గ్రంథులు ఎక్కువగా పనిచేయడం జరుగుతుంది.అప్పుడు ఒక్కసారిగా చల్లటి చెమటలు పట్టొచ్చు. చర్మం వేడిగా కాకుండా తడిగా, జిగటగా అనిపించొచ్చు. ఊరికే కూర్చున్నా ఈ పరిస్థితి రావచ్చు.

ఇతర లక్షణాలు ఉంటే మరింత జాగ్రత్త

చెమట ఒక్కటే వస్తే గుండె సమస్య అని చెప్పలేం. జ్వరం, ఆందోళన, రక్తంలో చక్కెర తగ్గడం, హార్మోన్ల మార్పులు, ఇన్ఫెక్షన్లు, కొన్ని మందుల వల్ల కూడా చెమట పట్టొచ్చు.అయితే చెమటతో పాటు ఛాతీలో బిగుతు లేదా భారంగా అనిపించడం, చేయి, భుజం, వీపు, మెడ లేదా దవడ భాగంలో నొప్పి, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది, వాంతులు, తల తిరగడం, తీవ్రమైన నీరసం, గుండె వేగం మారడం వంటి లక్షణాలు ఉంటే వెంటనే వైద్య సహాయం తీసుకోవాలి.

రోజువారీ పనుల్లోనూ చెమట ఎక్కువగా వస్తోందా?

ఇంతకుముందు సులభంగా చేసిన పనికే ఇప్పుడు విపరీతంగా చెమట పడుతోందా? మెట్లు ఎక్కడం, నడవడం లేదా ఇంటి పనులు చేస్తున్నప్పుడు చెమటతో పాటు ఆయాసం, ఛాతీలో అసౌకర్యం వస్తోందా? అయితే వైద్యుడిని సంప్రదించడం మంచిది.ఉదాహరణకు గతంలో 30 నిమిషాలు సులభంగా నడిచిన వ్యక్తికి ఇప్పుడు 10 నిమిషాలకే చెమట, ఆయాసం, నీరసం వస్తే.. ఆ మార్పును గమనించాలి.

రాత్రిపూట చెమట పడితే?

రాత్రి చెమట పట్టడానికి చాలా కారణాలు ఉండొచ్చు. గది వేడిగా ఉండటం, ఇన్ఫెక్షన్లు, హార్మోన్ల మార్పులు, కొన్ని మందులు ఇందుకు కారణం కావచ్చు.

టమాటాతో సాధ్యమేనంటున్న కొత్త పరిశోధన

మధ్య వయస్కుల్లో మెదడు పనితీరుపై టమాటాల ప్రభావంపై అధ్యయనం
రోజూ టమాటా పేస్ట్ తీసుకున్న వారిలో మెరుగైన ఏకాగ్రత, గ్రహణ శక్తి
జ్ఞాపకశక్తికి, మెదడు కణాల ఆరోగ్యానికి టమాటాలు మేలు చేసే అవకాశం
ఇది ప్రాథమిక అధ్యయనం మాత్రమేనని, మరిన్ని పరిశోధనలు అవసరమని వెల్లడి



ఆహారంలో టమాటాలను క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల మధ్య వయస్కులలో మెదడు పనితీరు మెరుగుపడుతుందని ఒక చిన్న క్లినికల్ ట్రయల్‌లో తేలింది. ముఖ్యంగా ఏకాగ్రత, సమాచారాన్ని వేగంగా గ్రహించే సామర్థ్యం, జ్ఞాపకశక్తి వంటి అంశాలపై టమాటాలు సానుకూల ప్రభావం చూపినట్లు పరిశోధకులు గుర్తించారు.


అధ్యయనం జరిగిందిలా..

ఈ పరిశోధన కోసం 40 నుంచి 55 సంవత్సరాల మధ్య వయసున్న 47 మంది ఆరోగ్యవంతులను ఎంపిక చేశారు. వీరికి 90 రోజుల పాటు వారి శరీర బరువుకు అనుగుణంగా గాఢత కలిగిన టమాటా పేస్ట్‌ను ఆహారంలో భాగంగా ఇచ్చారు. ఆ తర్వాత నెల రోజుల విరామం ఇచ్చి, మళ్లీ 90 రోజుల పాటు లైకోపీన్ చాలా తక్కువగా ఉండే ఆహారాన్ని అందించారు. ఈ అధ్యయనాన్ని 42 మంది విజయవంతంగా పూర్తి చేశారు.టమాటా పేస్ట్ తీసుకున్న కాలంలో వారిలో వచ్చిన మార్పులను పరిశీలించగా పలు ఆసక్తికరమైన విషయాలు వెల్లడయ్యాయి. వారిలో అనవసర విషయాలను పక్కనపెట్టి, ముఖ్యమైన సమాచారంపై దృష్టి కేంద్రీకరించే సామర్థ్యం (సెలెక్టివ్ అటెన్షన్) పెరిగింది. అలాగే, సమాచారాన్ని వేగంగా విశ్లేషించి, గ్రహించే వేగం కూడా మెరుగుపడింది. ముఖాలను, పేర్లను గుర్తుంచుకోవడం వంటి అనుబంధ జ్ఞాపకశక్తి (అసోసియేటివ్ మెమరీ)లో స్వల్ప వృద్ధి కనిపించింది.

లైకోపీన్ పాత్ర కీలకం

టమాటాలకు ఎర్రటి రంగును ఇచ్చే లైకోపీన్ అనే శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్ మెదడు పనితీరు మెరుగుపడటానికి కారణంగా పరిశోధకులు భావిస్తున్నారు. ఈ లైకోపీన్ రక్త-మెదడు అవరోధాన్ని (ఎశ్రీశీశీన-ఎతీఖుఅఅ ఖ్గుతీతీఅఅతీ) దాటి మెదడు కణాలకు చేరగలదు. అక్కడ ఆక్సీకరణ ఒత్తిడి, వాపును తగ్గించడం ద్వారా మెదడు ఆరోగ్యానికి తోడ్పడుతుంది.అంతేకాకుండా, టమాటా పేస్ట్ తీసుకున్న వారిలో మెదడు కణాల ఆరోగ్యానికి, జ్ఞాపకశక్తికి తోడ్పడే 'బ్రెయిన్-డిరైవ్డ్ న్యూరోట్రోఫిక్ ఫ్యాక్టర్' (డీణచీఖీ) అనే ప్రొటీన్ స్థాయిలలో స్వల్ప పెరుగుదలకు సంబంధించిన సంకేతాలు కనిపించాయని, అయితే దీనిపై స్పష్టమైన నిర్ధారణకు రాలేదని పరిశోధకులు తెలిపారు. వారి బ్రెయిన్ స్కాన్‌లను విశ్లేషించగా, మెదడులోని వివిధ ప్రాంతాల మధ్య సమాచార మార్పిడి విధానంలో మార్పులు జరిగినట్లు సూచనలు కనిపించాయి.అయితే, ఇది చాలా చిన్న స్థాయిలో జరిగిన అధ్యయనం మాత్రమేనని, దీని ఆధారంగా టమాటాలు జ్ఞాపకశక్తి క్షీణతను లేదా మతిమరుపును పూర్తిగా నివారిస్తాయని చెప్పలేమని పరిశోధకులు స్పష్టం చేశారు. ఈ ఫలితాలను నిర్ధారించుకోవడానికి మరింత ఎక్కువ మందిపై పెద్ద ఎత్తున పరిశోధనలు జరగాల్సి ఉందని వారు అభిప్రాయపడ్డారు.

ఫుడ్ అలర్జీ: సాధారణ ఆహారమే కొందరికి ప్రమాదకరం.. ఎందుకని?



ఆహారంలోని ప్రోటీన్లపై రోగనిరోధక వ్యవస్థ పొరపాటున దాడి చేయడమే ఫుడ్ అలర్జీ
వేరుశెనగ, పాలు, గుడ్లు, రొయ్యలు వంటివి ప్రధాన అలర్జీ కారకాలు
దద్దుర్లు, వాపు, వాంతులు, శ్వాస ఇబ్బందులు వంటివి సాధారణ లక్షణాలు
లక్షణాలు కనిపిస్తే నిర్లక్ష్యం చేయకుండా వైద్యులను సంప్రదించడం చాలా ముఖ్యం

మనం రోజూ తినే పాలు, గుడ్లు, వేరుశెనగ వంటి ఎన్నో ఆహారాలు సంపూర్ణ పోషకాలను అందించి మనల్ని ఆరోగ్యంగా ఉంచుతాయి. కానీ కొందరి విషయంలో మాత్రం అవే ప్రమాదకరంగా మారతాయి. ఆరోగ్యకరమైన ఆహారం తీసుకున్న తర్వాత కొందరిలో దద్దుర్లు, దురద, వాపు, వాంతులు, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది వంటి సమస్యలు కనిపిస్తుంటాయి. దీనినే 'ఫుడ్ అలర్జీ' అంటారు. ఇది సాధారణ సమస్యగా అనిపించినా, కొన్నిసార్లు ప్రాణాపాయ స్థితికి దారితీయగలదు. అందుకే దీనిపై పూర్తి అవగాహన అవసరం.

అసలు అలర్జీ ఎందుకు వస్తుంది?

సాధారణంగా మన రోగనిరోధక వ్యవస్థ) శరీరంలోకి ప్రవేశించే హానికర బ్యాక్టీరియా, వైరస్‌లపై పోరాడుతుంది. అయితే, ఫుడ్ అలర్జీ ఉన్నవారిలో మాత్రం రోగనిరోధక వ్యవస్థ పొరపాటు చేస్తుంది. పాలు, గుడ్లు, వేరుశెనగ వంటి ఆహార పదార్థాల్లో ఉండే కొన్ని ప్రోటీన్లను హానికరమైనవిగా గుర్తిస్తుంది. వాటిపై దాడి చేసేందుకు ఇమ్యునోగ్లోబ్యూలిన్ ఱు (xస్త్రఱు) అనే యాంటీబాడీలను ఉత్పత్తి చేస్తుంది. ఈ యాంటీబాడీలు మాస్ట్ కణాలను ప్రేరేపించి హిస్టమిన్ వంటి రసాయనాలను విడుదల చేస్తాయి. ఈ హిస్టమిన్ వల్లే చర్మంపై దద్దుర్లు, వాపు, దురద, శ్వాసనాళాలు సంకోచించడం వంటి లక్షణాలు కనిపిస్తాయి.

సాధారణంగా అలర్జీ కలిగించే ఆహారాలు

కొన్ని రకాల ఆహార పదార్థాలు ఫుడ్ అలర్జీలకు ప్రధాన కారణంగా నిలుస్తున్నాయి. వాటిలో ముఖ్యమైనవి:

వేరుశెనగలు, ఇతర గింజలు: వేరుశెనగ, జీడిపప్పు, బాదం, వాల్‌నట్‌లలోని ప్రోటీన్లు తీవ్రమైన అలర్జీలకు కారణమవుతాయి. కొన్నిసార్లు ఇది 'అనాఫైలాక్సిస్' అనే ప్రాణాపాయ స్థితికి దారితీయవచ్చు.

పాలు: ఆవు పాలలో ఉండే కేసిన్ (ఙుంవఅఅ), వే (ఖెష్ఠవఎ) ప్రోటీన్ల వల్ల పిల్లల్లో, పెద్దల్లో అలర్జీ రావచ్చు.
గుడ్లు: గుడ్డులోని ఓవల్బుమిన్) వంటి ప్రోటీన్లు అలర్జీని ప్రేరేపిస్తాయి.
చేపలు, రొయ్యలు (షెల్‌ఫిష్): వీటిలోని పార్వల్బుమిన్, ట్రోపోమైయోసిన్ వంటి ప్రోటీన్లు కొందరికి పడవు.
గోధుమలు: గోధుమ అలర్జీ అనేది గ్లూటెన్ పడకపోవడం లేదా సీలియాక్ వ్యాధికి భిన్నమైనది. ఇది గోధుమలోని కొన్ని ప్రత్యేక ప్రోటీన్ల వల్ల వస్తుంది.
సోయా, నువ్వులు: ఈ పదార్థాల్లోని ప్రోటీన్లు కూడా కొందరిలో దద్దుర్లు, వాపు, కడుపులో అసౌకర్యం వంటి లక్షణాలకు కారణమవుతాయి.

లక్షణాలను నిర్లక్ష్యం చేయవద్దు

ఫుడ్ అలర్జీ లక్షణాలు వ్యక్తిని బట్టి, తీసుకున్న ఆహారాన్ని బట్టి మారుతుంటాయి. తేలికపాటి దద్దుర్లు, దురద నుంచి పెదాలు, గొంతు వాచిపోయి శ్వాస అందకపోవడం వరకు తీవ్రత ఉంటుంది. లక్షణాలు కనిపించినప్పుడు సొంత వైద్యం చేసుకోవడం ప్రమాదకరం. వెంటనే వైద్యులను సంప్రదించి రక్త పరీక్షలు లేదా స్కిన్ టెస్టుల ద్వారా ఏ ఆహారం పడటం లేదో నిర్ధారించుకోవాలి. వైద్యుల సూచన మేరకు అలర్జీ కారక ఆహారాలకు దూరంగా ఉండటం, అవసరమైతే మందులు వాడటం ద్వారా ఈ సమస్యను నియంత్రించవచ్చు. ఆహారం విషయంలో అవగాహన, అప్రమత్తత చాలా అవసరం.

థైరాయిడ్ ఉన్నవారు మఖానా తినొచ్చా?

ఆధునిక జీవనశైలిలో చాలామందిని వేధిస్తున్న సమస్యల్లో థైరాయిడ్ ఒకటి. ఈ సమస్య ఉన్నవారు ఆహారం విషయంలో ఎన్నో జాగ్రత్తలు తీసుకోవాల్సి ఉంటుంది. ఏవి తినాలి, ఏవి తినకూడదు అనే సందేహాలు తరచుగా వస్తుంటాయి. ఈ నేపథ్యంలో తేలికపాటి స్నాక్‌గా ప్రాచుర్యం పొందిన 'మఖానా' థైరాయిడ్ రోగులకు సురక్షితమేనా? అనే ప్రశ్నకు నిపుణులు సమాధానమిస్తున్నారు. మఖానా తినడం వల్ల థైరాయిడ్ ఆరోగ్యంపై ఎటువంటి ప్రభావం ఉంటుందో వివరించారు.

మఖానా ఎందుకు సురక్షితం?

థైరాయిడ్ సమస్యలున్న వారికి మఖానా ఒక సురక్షితమైన, ఆరోగ్యకరమైన స్నాక్ అని తెలిపారు. దీనికి ప్రధాన కారణం మఖానాలో 'గాయిట్రోజెన్‌లు' లేకపోవడమే. సాధారణంగా క్యాబేజీ, క్యాలీఫ్లవర్, సోయా, కొన్ని రకాల మిల్లెట్ల వంటి వాటిలో ఈ గాయిట్రోజెన్‌లు ఉంటాయి. ఇవి శరీరంలో అయోడిన్ వినియోగాన్ని అడ్డుకుని, థైరాయిడ్ హార్మోన్ల ఉత్పత్తికి ఆటంకం కలిగిస్తాయి. అయితే, యూరియేల్ ఫెరాక్స్ అనే మొక్క నుంచి లభించే మఖానాలో ఈ సమ్మేళనాలు ఉండవు. అందువల్ల హైపోథైరాయిడిజం లేదా హైపర్‌థైరాయిడిజం ఉన్నవారు ఎటువంటి ప్రత్యేక తయారీ లేకుండానే మఖానాను సురక్షితంగా తినవచ్చని స్పష్టం చేశారు.

బరువు నియంత్రణ, పోషకాల లభ్యత

థైరాయిడ్ సమస్యతో బాధపడేవారిలో బరువు పెరగడం లేదా తగ్గడం ఒక సాధారణ లక్షణం. మఖానా బరువు నియంత్రణలో సమర్థంగా సహాయపడుతుంది. 30 గ్రాముల మఖానాలో దాదాపు 110 కేలరీలు మాత్రమే ఉంటాయి. ఇందులో ఉండే అధిక ఫైబర్, కాంప్లెక్స్ కార్బోహైడ్రేట్లు త్వరగా కడుపు నిండిన అనుభూతిని అందించి, అతిగా తినడాన్ని నియంత్రిస్తాయి.ఇంతేకాకుండా థైరాయిడ్ హార్మోన్ల సరైన పనితీరుకు అవసరమైన కీలక ఖనిజాలు మఖానాలో పుష్కలంగా ఉన్నాయి. ముఖ్యంగా థైరాయిడ్ గ్రంథి ఉత్పత్తి చేసే ఱ4 హార్మోన్‌ను క్రియాశీల ఱ3 హార్మోన్‌గా మార్చడంలో మెగ్నీషియం కీలక పాత్ర పోషిస్తుంది. ఈ మెగ్నీషియంతో పాటు కాల్షియం, ఫాస్పరస్, పొటాషియం వంటివి కూడా మఖానా ద్వారా శరీరానికి అందుతాయి.

సందీప్ కిషన్ సరసన..

శంబాల లాంటి బ్లాక్‌బస్టర్ తర్వాత నిర్మాతలు మహిధర్‌రెడ్డి, రాజశేఖర్ అన్నభీమోజు దర్శకుడు యుగంధర్ మునిఁకలిసి మళ్లీ ఓ సినిమాను రూపొందించబోతున్నారు. సందీప్ కిషన్ హీరోగా షైనింగ్ పిక్చర్స్ బ్యానర్‌పై యుగంధర్ ముని తెరకెక్కిస్తున్న ఆ చిత్రమే 'కరికాల'. రెండు చాప్టర్లుగా రూపుదిద్దుకోనుందీ సినిమా. మొదటి చాప్టర్ 2027 జూలై 2న, రెండో చాప్టర్ 2027 అక్టోబర్ 28న విడుదల కాబోతున్నట్టుగా మేకర్స్ ప్రకటించారు.సోషియో ఫాంటసీ, విజువల్ వండర్‌గా తెరకెక్కిస్తున్న ఈ చిత్రం సందీప్ కిషన్‌కు జోడీగా కేథరిన్ థ్రెసా నటించనుంది. ఈ మేరకు హీరోయిన్‌కు వెల్‌కమ్ చెప్తూ చిత్రయూనిట్ ఓ స్పెషల్ పోస్టర్‌ను విడుదల చేసింది. సందీప్ కిషన్, కేథరిన్ థ్రెసా తెరపై మొదటి సారిగా కలిసి కనిపించబోతున్నారు.ఇక ఈ చిత్రంలో కేథరిన్ థ్రెసా ఓ డిఫరెంట్ రోల్‌ను పోషించబోతున్నట్టుగా తెలుస్తోంది. భారతీయ ప్రేక్షకులకు ఒక ప్రత్యేకమైన సోషియో-ఫాంటసీ అనుభవాన్ని అందించాలని లక్ష్యంగా ఈ మూవీ టీమ్ పనిచేస్తోంది. ఈ సినిమాకు శ్రీచరణ్ పాకాల సంగీతం అందిస్తున్నారు.



రెట్రో స్టైల్.. బోల్డ్ మేకోవర్..

నేచురల్ స్టార్ నాని తన నెక్స్ట్ భారీ ఎంటర్‌టైనర్ 'బ్లడీ రోమియో'తో ప్రేక్షకుల ముందుకు వచ్చేందుకు సిద్ధమవుతున్నారు. 'ఓజీ' డైరెక్టర్ సుజీత్ దర్శకత్వం వహిస్తున్నారు. వీరిద్దరి కాంబోలో వస్తున్న తొలి సినిమా ఇదే. డార్క్ హ్యూమర్, ఎక్సయిటింగ్ యాక్షన్, విలక్షణమైన పాత్రలతో ఈ సినిమా ప్రేక్షకులను అలరించనుంది. ఇప్పటికే విడుదలైన టైటిల్ గ్లింప్స్‌కు అద్భుతమైన స్పందన లభించడంతో సినిమాపై ఆసక్తి పెరిగింది.వెంకట్ బోయనపల్లి నిహారిక ఎంటర్‌టైన్‌మెంట్, యునానిమస్ ప్రొడక్షన్స్‌తో కలిసి నిర్మిస్తున్న ఈ చిత్రం త్వరలోనే సెట్స్‌పైకి వెళ్లనుంది. ఈ సినిమా కోసం నాని తన సరికొత్త లుక్‌ను పరిచయం చేశారు.



హీరోయిన్ల దుస్తులు, శరీరంపై కామెంట్స్..



బాలీవుడ్ నటీనటులపై, ముఖ్యంగా హీరోయిన్ల వ్యక్తిగత జీవితాలు, దుస్తులు, శరీరాకృతిని లక్ష్యంగా చేసుకుని పెరుగుతున్న ఆన్‌లైన్ ట్రోలింగ్‌పై నటి మృణాల్ ఠాకూర్ తీవ్రంగా స్పందించారు. తోటి నటీమణులు కత్రినా కైఫ్, కృతి సనన్‌లకు ఆమె బాసటగా నిలిచారు. ప్రతి ఒక్కరికీ తమ జీవితాన్ని ఇష్టానుసారం జీవించే హక్కు ఉంటుందని, ఇతరుల వ్యక్తిగత ఎంపికలను విమర్శించే అధికారం ఎవరికీ లేదని ఆమె స్పష్టం చేశారు.ఇటీవల తన 'పూజా మేరీ జాన్' సినిమా ప్రమోషన్లలో భాగంగా ఇచ్చిన ఒక ఇంటర్వ్యూలో మృణాల్ ఈ వ్యాఖ్యలు చేశారు. ప్రసవానంతర శారీరక మార్పుల కారణంగా కత్రినా కైఫ్ బాడీ షేమింగ్‌కు గురికావడం, ఒక జువెలరీ యాడ్‌లో ధరించిన దుస్తుల కారణంగా కృతి సనన్ విమర్శలు ఎదుర్కోవడం వంటి సంఘటనల నేపథ్యంలో ఆమె స్పందించారు. కత్రినా, కృతి ఇద్దరూ సినిమా రంగానికి ఎంతో సేవ చేశారని, అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందారని గుర్తుచేశారు.

అమ్మకానికి హాలీవుడ్ నటి పాత ఇల్లు..



ప్రముఖ హాలీవుడ్ నటి, ఆస్కార్ విజేత రెనీ జెల్వెగర్‌కు చెందిన ఒకప్పటి విలాసవంతమైన రాంచ్ (ఫామ్‌హౌస్) తిరిగి అమ్మకానికి వచ్చింది. కాలిఫోర్నియాలోని టోపంగాలో ఉన్న ఈ నివాసాన్ని ఆమె నాలుగేళ్ల క్రితమే విక్రయించగా, ప్రస్తుతం దీనిని దాదాపు 8 మిలియన్ డాలర్ల (సుమారు రూ. 66 కోట్లు) ధరకు మార్కెట్‌లో ఉంచారు.సుమారు 10 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న ఈ ప్రాపర్టీని రెనీ జెల్వెగర్ 2015లో 3.35 మిలియన్ డాలర్లకు కొనుగోలు చేశారు. ఆ తర్వాత ఆమె ఈ ఇంటిని పూర్తిగా పునరుద్ధరించారు.

ఆద్యంతం థ్రిల్‌ను పంచే 'అ'


రాహుల్ విజయ్(, అర్చన అయ్యర్ ప్రధాన పాత్రల్లో తెరకెక్కుతున్న చిత్రం 'అ'. సాయి బాలి దర్శకత్వంలో) స్టార్ బాక్స్ స్టోరీస్, రిపుల్ స్టైడ్ స్టూడియోస్ బ్యానర్లపై కనకరావు తొనంగి, అభిషేక్ కే, గ్యారీ బీహెచ్ నిర్మిస్తున్నారు. ఈ సినిమా అక్టోబర్ 30న విడుదల కానుంది. ఈ నేపథ్యంలో ఈ చిత్రంలోని 'ఇదేనా ఇదేనా' సాంగ్ ఆవిష్కరణ కార్యక్రమం హైదరాబాద్‌లో నిర్వహించారు. శ్రీచరణ్ పాకాల స్వరాలు సమకూర్చిన ఈ పాటను షణ్ముఖ భరద్వాజ్ ఆలపించారుసుమన్ చిక్కాల ఈ పాటకు సాహిత్యం అందించారు. ఈ పాట ఆవిష్కరణ సందర్భంగా కథానాయకుడు రాహుల్ విజయ్ మాట్లాడుతూ.. "అ' మిస్టిరీయస్ ఇంట్రెస్టింగ్ ఇన్వెస్టిగేషన్ థ్రిల్లర్‌గా ప్రేక్షకులందరికి థ్రిల్‌ను పంచబోతుంది" అన్నారు. 'నా కెరీర్ ప్రారంభంలోనే మంచి పాత్ర చేయడం లక్కీగా ఫీలవుతున్నా'నని కథానాయిక అర్చన అయ్యర్ చెప్పింది. దర్శకుడు సాయి బాలి



మాట్లాడుతూ.. "టైటిల్ చుట్టూ ఉన్న అమ్మాయి, అదృశ్యం, అన్వేషణ, అనుమానం, అసాంఘికం, అమానుషం..ఈ పదాల మధ్యే కథ మొత్తం ఉంది" అని తెలిపారు. 'స్నేహితులు అందరం కలిసి ఈ సినిమా చేస్తున్నాం. ఈ ప్రాజెక్టులో బాగమైనందుకు గర్వంగా ఉంద'ని నిర్మాత గ్యారీ బీహెచ్ చెప్పారు. నటుడు నరేశ్, కో ప్రొడ్యూసర్ అభినవ్, సంగీత దర్శకుడు శ్రీచరణ్ పాకాల, సింగర్ షణ్ముఖ్, లిరిసిస్ట్ సుమన్ తదితరులు పాల్గొన్నారు.

ప్రతి సినిమా వ్యక్తిగతంగా నన్ను మారుస్తుంది!

'పెళ్లి చూపులు' తర్వాత నేను కంఫర్ట్‌గా ప్రమోషన్ చేస్తూ, రెండు మూడు సార్లు కాపీ చెక్ చేసుకుని, రిలీజ్‌కు తీసుకొస్తున్న సినిమా ఇది. మా మూవీ బ్యాక్‌డ్రాప్ లోనే చాలా సీజీ వర్క్ ఉంది. ప్రీ ప్రొడక్షన్ టైమ్‌లోనే మాకు సీజీ వర్క్ ఎంత ఇంపార్టెంట్ అనేది తెలిసింది. ఫిబ్రవరి లోనే సీజీ సీన్స్ అన్నీ ఇచ్చేశాం. సెన్సార్ సర్టిఫికెట్ సోమవారం వస్తుందనుకుంటున్నాం. సర్టిఫికెట్ ఏది ఇచ్చినా ఫర్వా లేదు. ఒక్కో సినిమా ఒక్కో కారణం వల్ల చేస్తాం. ఈ సినిమా అంతే.చరిత్రలో మన ప్రజలకు జరిగిన అన్యా యాల గురించి తెలుసుకుంటుంటే ఇవన్నీ నిజమా, ఇంత దారుణంగా జరి గాయా అని షాక్‌కు గురవుతాం. కొంద రికి మనమంటే అసలు లెక్కే కాదు. చెట్లు పుట్టల్లా మనం కూడా వాళ్లకు ఒకటే. అంత తక్కువగా చూసేవాళ్లు. మన దేశ భవిష్యత్ గురించి మనం ఆలోచించా లంటే చరిత్ర తెలియడం ముఖ్యం. ఈ సినిమాను మేము కరెక్ట్‌గా అటెంప్ట్ చేస్తే మరిన్ని



ఇలాంటి సినిమాలు వస్తాయి. మన చరిత్రలో రహస్యంగా మనకు తెలియకుండా మిగిలిపోయిన అధ్యాయా లను సినిమా మాధ్యమం ద్వారా వెలికితీసే ప్రయత్నాలు జరుగుతాయి. లేదంటే ఇంకెవరూ ఇలాంటి కథల్ని ముట్టుకోరు. అందుకే బాధ్యతగా, జాగ్ర త్తగా ఈ సినిమా రూపొందించాం.మన చరిత్రలో ప్రజల కోసం నిలబడిన ఎంతోమంది గొప్ప వీరులున్నారు. ఈ వీరులంతా మూడు పదుల్లోనే చనిపో యారు. వారే 'రణబాలి'కి స్ఫూర్తి. ఆ వీరుల గొప్పదనం, మన పూర్వీకులు ఎదుర్కొన్న దారుణాలు, మనం ఒక సొసైటీగా అప్పుడు చేసిన తప్పేంటి, బ్రిటీషర్స్ ఈ విశాల దేశాన్ని ఎలా ఆక్రమించుకున్నారు.. ఇలా అన్నింటినీ 'రణబాలి' ద్వారా బిగ్‌స్క్రీన్‌పై చూపించ బోతున్నాం. ఈ సినిమా చూసి బయటకు వచ్చాక మన చరిత్ర, సంస్కృతి గురించి మాట్లాడుకుంటారు. ఇది సాఫ్ట్‌గా చెప్పే కథ కాదు, సాఫ్ట్‌గా చూపించే ప్రపంచం కాదు. మా సినిమా లో కేవలం యాక్షన్ కోసమే యాక్షన్ సీన్సులు చేయలేదు.

PRINTED AND PUBLISHED BY PANUTULA PRIYANKA, ON BEHALF OF PANUTULA PRIYANKA, PRINTED AT M/S.PARAHUSHAR PRINTING PUBLICATION, 1-4-36, SRINAGAR COLONY, MAHABUBABAD, WARANGAL TELANGANA -506101.AND PUBLISHED AT #H.NO.12-155, RAVINDER REDDY COMPLEX, NEAR HANUMANTEMPLE, IDA BOLLARAM MUNICIPALITY, JINNARAM MANDAL, SANGAREDDY DIST - 502325, TELANGANA STATE. EDITOR: PANUTULA PRIYANKA. RNI NO: TGTEL/25/A1872, Email: mathrubhoomiceo@gmail.com, Phone: 9182698313.